

సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు

# చైతన్యరథం

e-paper



సంకలనం : తెలుగుదేశం పార్టీ | 12 నవంబరు 2022 శనివారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 262


## ఈ దరిద్రాన్ని వదిలించండి



4

- వరుస కుంభకోణాలకు సమాధానం చెప్పలేకపోతున్నాం
- అడ్డగోలు పనులు చేస్తూ మమ్మల్ని ఇరికించేస్తున్నారు
- సీనియర్లను విస్మరించి బ్రోకర్లను ప్రోత్సహిస్తున్నారు
- ఆయనను రక్షించడానికి మేం బలిపశువులు కాలేం
- ముఖ్యమంత్రి జగన్ ఎదుట ఉత్తరాంధ్ర నేతల ఆవేదన

## సమరమే!



జనవరి 27 నుంచి లోకేష్ పాదయాత్రకు శ్రీకారం

- జగన్‌రెడ్డి విధ్వంసక పాలనపై యువనేత సమరశంఖం
- ఏడాదిపాటు కొనసాగనున్న యువనేత పాదయాత్ర
- కుప్పం నుంచి ఇచ్ఛాపురం దాకా కొనసాగనున్న యాత్ర
- మహిళలు, యువత, రైతాంగ సమస్యలే ప్రధాన ఎజెండా
- పీడిత ప్రజలకు భరోసా... ప్రజాచైతన్యమే ప్రధాన లక్ష్యం

ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో...

## కర్త, కర్మ, క్రియ జగన్‌రెడ్డే

- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం



8



5

5

మరోసారి ఎ1, ఎ2లకు

## చిప్పకూడు ఖాయం

- లిక్కర్ దొంగల కథ... ఢిల్లీలో అడ్డం తిరిగింది!
- ఏపిలోనూ జె-గ్యాంగ్ దోపిడీని బయటకు తెస్తాం
- టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌కు

## కుప్పంలో హాల్ట్ ఇవ్వండి

రైల్వే కమర్షియల్ జిఎంకు కుప్పం టిడిపి నేతల వినతి



10

# మహాపురుషుడి మైలురాళ్లు



## చదువుకే ప్రాధాన్యం

కాలేజీ రోజులలో కీలుగుర్రం
సినిమాలో మొదట నటించే
అవకాశం వచ్చినా చదువుని
పూర్తి చేయాలనే పట్టుదలతో
ఆ అవకాశాన్ని తిరస్కరించిన
అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్ధన్

## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ




లామ్‌లో కేంద్ర వ్యవసాయ
విశ్వవిద్యాలయం
2015లో గుంటూరు
జిల్లా లామ్ వద్ద
ప్రారంభించారు
మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్


కందుకూరి వారి సంస్కారం,
గురజాడవారి ప్రబోధం,
అల్లూరి విప్లవం,
టంగుటూరి నిబ్బరం,
అమరజీవి త్యాగం
తెలుగుజాతిలో పెంచడమే
నా లక్ష్యం
#100YearsOfNTR #NTRLivesOn


ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలు
ఏమయ్యాయి పులివెందుల పులకేశి ?
127
98.4% హామీల అమలు అంటే ఇదేనా?
నేడు
ఐఆర్, ఫిట్‌మెంట్,
పీఆర్‌సీ విషయంలో
నమ్మించి మోసం
చేశారు.
ప్రభుత్వ ఉద్యోగులు
ఉద్యోగులు కోరుకున్న విధంగా అధికారంలోకి రాగానే 27% IR ఇస్తాం.
అంతేకాదు సకాలంలో PRC అమలు పరుస్తాం.
ఉద్యోగులను నిట్టనిలువునా వంచించిన జగన్‌రెడ్డి

# ఈ దరిద్రాన్ని వదిలించండి!

- వరుస కుంభకోణాలకు సమాధానం చెప్పలేకపోతున్నాం
- అడ్డగోలు పనులు చేస్తూ మమ్మల్ని ఇరికించేస్తున్నారు
- సీనియర్లను విస్మరించి బ్రోకర్లను ప్రోత్సహిస్తున్నారు
- ఆయనను రక్షించడానికి మేం బలిపశువులు కాలేం
- ముఖ్యమంత్రి జగన్ ఎదుట ఉత్తరాంధ్ర నేతల ఆవేదన



(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - విశాఖపట్నం)

విశాఖలో రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి ఒంటెద్దు పోకడలతో చేస్తున్న వరుస కుంభకోణాలపై ప్రజలు, ప్రతిపక్షాలకు సమాధానం చెప్పలేకపోతున్నాం... ఆయనను సాధ్యమైనంతవరకు విశాఖపట్నం నుంచి బయటకు పంపించే ఏర్పాటుచేయాలని ఉత్తరాంధ్రకు చెందిన పలువురు వైసిపి సీనియర్ మంత్రులు, శాసనసభ్యులు ముఖ్యమంత్రి జగన్ ఎదుట మొరపెట్టుకున్నారు. ప్రధాని మోడీకి స్వాగతం పలికేందుకు శుక్రవారం సాయంత్రం విశాఖపట్నం వెళ్లిన సిఎం జగన్ పోర్టు గెస్ట్ హౌస్‌లో బసచేశారు. ఉత్తరాంధ్రలో తాజాగా నెలకొన్న పరిణామాలపై సీనియర్ నేతలు రాత్రి ముఖ్యమంత్రితో సుదీర్ఘంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇటీవల ఉత్తరాంధ్రలో నెలకొన్న పరిణామాలను పార్టీ సీనియర్లు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చినట్లు సమాచారం. విజయసాయిరెడ్డి పార్టీ సీనియర్లను పక్కనబెట్టి కొందరు బ్రోకర్లను ఏర్పాటుచేసుకొని వ్యవహారాలు నడిపిస్తున్నారు, అదేమని ప్రశ్నిస్తే మీ పేరు చెబుతున్నారు, అంతా సిఎం ఎరుకలోనే ఉందని చెబుతూ తమకు తలపోటు తెస్తున్నారని వారు వాపోయారు. ఉదాహరణకు తొలుత ఎన్ సిసి భూముల వ్యవహారంలో తలదూర్చారు, తర్వాత దసపల్లా భూములు, తాజాగా రేడియంట్ భూములు, అల్లుడి పేరిట వందలాది ఎకరాల భూముల కొనుగోలు... ఇలా ఒకదాని వెంట ఒకటిగా ఆయన భూదందాల్లో భాగస్వామిగా ఉన్నారు. ఈ ఆరోపణలనుంచి బయటపడేందుకు ఆయన ఇటీవల ఎంపి ఎంవివి సత్యనారాయణను కూడా బురదలోకి లాగారని సిఎం దృష్టికి తెచ్చినట్లు సమాచారం. మీ ఆదేశాలకు లోబడి మేం ఉత్తరాంధ్ర ఉద్యమానికి దిగాం...అయితే అనూహ్యంగా విజయసాయిరెడ్డి కుంభకోణాలు తెరపైకి రావడం వల్ల మేం జనంలోకి వెళ్లలేక పోతున్నాం, పార్టీతో సంబంధం లేని ప్రైవేటు సైన్యాన్ని ఏర్పాటుచేసుకొని ఆయన భూదందాలు కొనసాగిస్తున్నారు, అదేమంటే సిఎం పేరు చెబుతున్నారు, అందులో మీ పాత్ర ఉందో, లేదో మాకు తెలియదు, మేం మాత్రం ప్రజలు, ప్రతిపక్షాలకు సమాధానం చెప్పుకోలేక పోతున్నామని పలువురు సీనియర్ మంత్రులు ఆవేదన వ్యక్తంచేసినట్లు తెలుస్తోంది. అడ్డగోలు వ్యవహారాలు చేస్తున్న ఆయన తరపున వకాల్తా పుచ్చుకొని తాము బలిపశువులు కాలేమని సీనియర్ మంత్రి ఒకరు నిర్మొహమాటంగా చెప్పినట్లు తెలుస్తోంది. దీనిపై ముఖ్యమంత్రి జగన్ స్పందిస్తూ... వైవి సుబ్బారెడ్డిని ఉత్తరాంధ్ర ఇన్‌చార్జిగా పంపించాం, విజయసాయితో సమస్య ఉందని తెలిసే ఆయనను ఉద్యమానికి దూరంగా ఉండాలని ఆదేశించాం, కొద్దిరోజులు ఓపికపట్టండి, ఆయనను ఉత్తరాంధ్రలో అడుగుపెట్టకుండా చూస్తానని సీనియర్లకు భరోసా ఇచ్చినట్లు తెలుస్తోంది. సాధ్యమైనంతవరకు తమకు విజయసాయిరెడ్డి తలపోటు వదిలించాలని, ఆయన ఎంత ఎక్కువకాలం విశాఖలో ఉంటే పార్టీ అంత తీవ్రంగా నష్టపోతుందని సీనియర్లు కుండబద్దలుగొట్టినట్లు తెలిసింది. తనపై సీనియర్లు ఫిర్యాదు చేస్తున్న సమయంలో అక్కడే ఉన్న విజయసాయిరెడ్డి తనపై సీనియర్లలో నెలకొన్న ఆగ్రహాన్ని పసిగట్టి మారుమాట్లకుండా మిన్నకుండిపోయినట్లు సమాచారం. శుక్రవారం రాత్రి పోర్టు గెస్ట్ హౌస్‌లో ముఖ్యమంత్రిని కలిసిన వారిలో మంత్రులు బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావు, సీదిరి అప్పలరాజు, బూడి ముత్యాలనాయుడు, ఎంపి ఎంవివి సత్యనారాయణ, పలువురు మాజీమంత్రులు, సీనియర్ శాసనసభ్యులు ఉన్నారు.

# జనవరి 27నుంచి లోకేష్ పాదయాత్రకు శ్రీకారం

- జగన్ రెడ్డి విధ్వంసక పాలనపై యువనేత సమరశంఖం
- ఏడాదిపాటు కొనసాగనున్న యువనేత పాదయాత్ర
- కుప్పం నుంచి ఇచ్ఛాపురం దాకా కొనసాగనున్న యాత్ర
- మహిళలు, యువత, రైతాంగ సమస్యలే ప్రధాన ఎజెండా
- పీడిత ప్రజలకు భరోసా... ప్రజాచైతన్యమే ప్రధాన లక్ష్యం



(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

తెలుగుదేశం పార్టీ యువకెరటం నారా లోకేష్ పాదయాత్రకు ముహూర్తం ఖరారైంది. ఇందుకు పార్టీ అధినేత నుంచి గ్రీన్ సిగ్నల్ లభించింది. 2023 జనవరి 27వతేదీన తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నుంచి పాదయాత్రకు శ్రీకారం చుట్టనున్నారు. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం వరకు సుమారు 4వేల కిలోమీటర్ల పొడవున లోకేష్ పాదయాత్ర కొనసాగనుంది. ప్రతిరోజు 12 నుంచి 15కిలోమీటర్ల మేర పాదయాత్ర నిర్వహించనున్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న జగన్మోహన్ రెడ్డి విధ్వంసక పాలనను ఎండగడుతూ ప్రజాసమస్యలపై గళమెత్తడమే లక్ష్యంగా ఈ యాత్ర సాగనుంది. ఏడాది పాటు జనం మధ్యే ఉండే విధంగా పాదయాత్ర రూట్ మ్యాప్ సిద్ధమవుతోంది. రాష్ట్రంలో యువత, మహిళలు, రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలే ప్రధాన ఎజెండాగా పాదయాత్ర కొనసాగుతుంది. దీనికితోడు జగన్మోహన్ రెడ్డి విధ్వంసక పాలనతో తరలిపోయిన పరిశ్రమలు, జె-ట్యాక్స్, పన్నుల భారంతో జనజీవనం అస్తవ్యస్థంగా మారిన విధానంపై ప్రజలను చైతన్యవంతం చేయడమే లక్ష్యంగా పాదయాత్ర సాగనుంది. పార్టీలో యువరక్తాన్ని ప్రోత్సహించేలా పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేస్తూ యాత్ర ముందుకు సాగనుంది. యువనేత పాదయాత్ర ఖరారైందన్న వార్త శుక్రవారం మీడియాలో వచ్చిన వెంటనే రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నెలకొంది. తెలుగుదేశం పార్టీలో యువతరానికి ప్రతినిధిగా ఉంటూ అధికారపార్టీ అరాచకాలపై దూకుడుగా ముందుకెళ్తూ పోరాడుతున్న లోకేష్ చేయబోయే పాదయాత్ర... వివిధ కారణాల వల్ల స్తబ్ధుగా ఉన్న కేడర్‌ను యాక్టివేట్ చేయడానికి టానిక్‌లా ఉపయోగపడుతుంది. లోకేష్ పాదయాత్ర ముగిసేటప్పటికి సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ కూడా వెలువడే అవకాశాలుండటంతో యాత్ర నుంచి నేరుగా ఆయన ఎన్నికల కదనరంగంలోకి వెళ్లే అవకాశాలున్నాయి.

# మరోసారి ఎ1, ఎ2లకు చిప్పకూడు ఖాయం

● లిక్కర్ దొంగల కథ... ఢిల్లీలో అడ్డం తిరిగింది! ● ఎపిలోనూ జె-గ్యాంగ్ దోపిడీని బయటకు తెస్తాం

● టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



మంగళగిరి (చైతన్యరథం), నవంబర్ 11: ఏపీలో జరుగుతున్న జే బ్రాండ్ లిక్కర్ వ్యాపారాన్ని దేశమంతా విస్తరించాలని జే గ్యాంగ్ పథకం రూపొందించింది... ఢిల్లీలో కథ అడ్డం తిరిగి అడ్డంగా దొరికిపోయారని తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దుయ్యబట్టారు. మంగళగిరిలో బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పర్యటించిన లోకేష్ మీడియాతో మాట్లాడుతూ ఏపిలో జరిగిన లిక్కర్ స్కాంని కూడా బయటకి తీస్తాం. మరోసారి ఎ1, ఎ2లు చిప్పకూడు తినడం ఖాయమని అన్నారు. 16 నెలలు చిప్పకూడు తిన్న వాడు ఒక్క ఛాన్స్ అంటే అధికారమిచ్చారు. దొంగలకు అధికారమివ్వడంతో అన్ని పెంచుకుంటూ పోతున్నారు. ఇప్పుడు ప్రజలపై భారం మోపుతున్నాడని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి జగన్ కుడిచేత్తో రూ.10 ఇచ్చి ఎడమ చేత్తో రూ.100 కొట్టేస్తున్నాడని అన్నారు. చెత్త పన్ను, ఇంటి పన్ను, విద్యుత్ ఛార్జీలు, ఆర్టీసి ఛార్జీలు, పెట్రోల్, డీజిల్ ధరలు, నిత్యావసర సరుకుల ధరలు ఇలా అన్నింటా బాదేపనిలో నిమగ్న మయ్యాడని అన్నారు. ఫ్యాన్ వెయ్యడానికి స్విచ్ ముట్టుకుంటేనే షాక్ కొడుతుంది. రూ.200 పెన్షన్‌ని చంద్రబాబు 2వేల రూపాయలు చేశారు. 3వేల పెన్షన్ ఇస్తానని ఓట్లేయించుకొని మూడున్నర ఏళ్లలో జగన్ మోసపు రెడ్డి పెంచింది 500 మాత్రమేనని అన్నారు. బియ్యం తప్ప రేషన్‌లో ఇతర సరుకులు ఏమి ఇవ్వ డం లేదన్నారు. రాష్ట్రంలో పెద్ద సైకో చెలరేగిపోతుంటే మంగళగిరిలో బుల్లి సైకో ఆర్కే కూల్చివేతల్లో మునిగి తేలుతున్నాడని అన్నారు. ఎన్నికల ముందు లోకేష్ గెలిస్తే ఇళ్లు కూలుస్తాడు అని అన్న బుల్లి సైకో ఇప్పుడు రియల్ ఎస్టేట్ దందా కోసం అన్ని గ్రామాల్లో ఇళు కూలుస్తున్నాడని ఆరోపించారు. రియల్ ఎస్టేట్ వారికి మేలు చెయ్యడానికి వారి వద్ద ముడుపులు తీసుకొని పేదల కూలుస్తున్నాడు. నియోజకవర్గంలో మట్టి, ఇసుక దందాలో ఎమ్మెల్యే ఆయన అనుచరులు కోట్లు కొల్లగొడుతున్నారని నిప్పులు చెరిగారు. రాష్ట్ర మంతా ఇసుక ఒక రేటు ఉంటే మంగళగిరిలో మరో రేటు... టన్నుకి అదనంగా రూ.200 వసూలు చేస్తున్నారు. రాష్ట్రమంతా టన్ను రూ.450ఉంటే గుండిమెడ ఇసుక రీచ్‌లో టన్ను ఇసుక రూ.650 అమ్మి ప్రజల్ని అడ్డంగా దోచేస్తున్నారని అన్నారు. మంగళగిరి లో వైసిపి నేతల దోపిడి, అవినీతిపై పెద్ద ఎత్తున ఉద్యమి స్తాం. ఇచ్చిన హామీలన్నీ ఎమ్మెల్యే అమలు చేసే విధంగా పోరాట కార్యాచరణ రూపొందిస్తామని లోకేష్ పేర్కొన్నారు.

ఆదుకో మనవడా అని అడిగిన వృద్ధురాలికి...

# అరగంటలో యువనేత లోకేష్ సాయం

## ఆనందంతో పొంగిపోయిన వృద్ధురాలు శివపార్వతి



(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - మంగళగిరి)

బతుకుబండి లాగలేకపోతున్నా... ఆదుకో మనవడా అంటూ ఓవృద్ధురాలు సాయమడిగిన అరగంటలో ఆపన్నహస్తాన్ని అందించి దాతృత్వాన్ని చాటుకున్నారు. టిడిపి యువనేత నారా లోకేష్. బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా లోకేష్ శుక్రవారం మంగళగిరిలో పర్యటిస్తున్న సమయంలో శివపార్వతి అనే అవ్వ గుంత పుంగనాల వ్యాపారానికి టిఫిన్ బండి అవసరం, ఈ వ్యాపారంతో వచ్చే చాలచాలని ఆదాయం బండికి అద్దెకట్టడానికే సరిపోతోంది, ఆదుకో మనవడా అంటూ సాయం కోరింది. వెనువెంటనే లోకేష్ తమ సిబ్బందికి ఆదేశాలిచ్చి అరగంటలో టిఫిన్ బండి తెప్పించి ఇవ్వడంతో శివపార్వతి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. నేను నియోజకవర్గంలో సొంత నిధులతో 12సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నా. అన్నక్యాంటీన్,ఎన్టీఆర్ సంజీవని, స్త్రీ శక్తి ద్వారా కుట్టు మిషన్లు, పెళ్లి కానుక, తోపుడు బండ్లు ఇలా అనేక కార్యక్రమాలను చేపడుతున్నాం. ఎన్టీఆర్ సంజీవని ద్వారా ఇప్పటికే 16వేల మందికి ఉచితంగా వైద్య సహాయం అందించడం జరిగింది. త్వరలో బీపీ, షుగర్‌కి ఉచితంగా మందులు కూడా ఇవ్వబోతున్నాం. తనను గెలిపిస్తే మరిన్ని సంక్షేమాలను అమలు చేస్తానని చెప్పారు.

మంగళగిరి టౌన్ ఇందిరా నగర్‌లో బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా లోకేష్ విస్తృతంగా పర్యటించారు. రాబోయే ఎన్నికల్లో తనను గెలిపిస్తే మంగళగిరి నియోజకవర్గంలో పేదలకు 10 వేల ఇళు నిర్మిస్తా. గెలిచిన ఏడాదిలో కొండ ప్రాంతాల్లో నివసిస్తున్న వారికి బట్టలు పెట్టి పట్టాలు ఇస్తా. కొండ ప్రాంతాల్లో నివసిస్తున్నవారికి త్రాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తానని చెప్పారు. తన పర్యటనలో స్వయం ఉపాధి కోసం 8మందికి లోకేష్ తోపుడుబండ్లను అందజేశారు.

# టిడిపిలోకి చేరికలు

మంగళగిరి టౌన్ 5,6 వార్డులకు చెందిన 80 వైసిపి కుటుంబాలు లోకేష్ సమక్షంలోశుక్రవారం టిడిపిలో చేరాయి. ఏకలవ్య గిరిజన సేవా సంఘం అధ్యక్షుడు ఇట్టా శివ ప్రసాద్, వైసిపి నేత తోట గౌరీ శంకర్ తదితరులను లోకేష్ పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



# మంగళగిరిలో లోకేష్‌కి నీరాజనం































# సంక్షోభంలో ఆక్వారంగం

- పడిపోయిన రొయ్యల ధర
- మంత్రుల కమిటీ నిర్ణయానికి విలువలేదు
- ఆక్వా రైతులు పంట విరామం ప్రకటించే పరిస్థితి
- టమోటా కేజీ 50 పైసలకు అమ్మే రైతును పట్టించుకోని ప్రభుత్వం
- మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి



నెల్లూరు, నవంబరు 11(చైతన్యరథం): రాష్ట్రంలో ఆక్వా రంగం సంక్షోభంలో చిక్కుకుందని, రొయ్యల రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆన్‌లైన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... ఆక్వా సేద్యం కుదేలైంది. జగన్‌రెడ్డి ఆక్వా కల్చర్‌పై కొత్త చట్టాలు తీసుకురాక ముందు పరిస్థితి బాగుంది. అక్టోబరు 17న సజ్జల రామకృష్ణా రెడ్డి, బొత్స సత్యనారాయణ, సీదిరి అప్పలరాజులు కలిసి రొయ్యలకు రేట్లు నిర్ణయించారు. నాటి నుంచి రొయ్యల రైతుల పరిస్థితి రివర్స్ అయింది. ఏపీ స్టేట్ ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ యాక్ట్(యాక్ట్ ఆఫ్ 29/ 2020), సీడ్ యాక్ట్ నం.36/2020లను తీసుకొచ్చారు.రొయ్యల సేద్యంచేసే రైతులపై, సీడ్ తయారుచేసే హేచరీలపై,ఫీడ్ తయారుచేసే పరిశ్రమలపై, ప్రాసెసింగ్ యూనిట్లపై, ఎగుమతులు చేసే కంపెనీలపై చట్టం తీసుకొచ్చి తమ చేతుల్లో పెట్టుకోవాలనిచూశారు. ఈ కారణంగా రొయ్యల రైతులు తీవ్రనష్టాలు చవిచూస్తున్నారు.

రొయ్యల రైతులు విజయవాడలో సమావేశమై క్రాప్ హాలిడే ప్రకటిస్తామని రెండు నెలల క్రితం ప్రకటించారు. అయినా ఈ ప్రభుత్వం పట్టించుకోలేదు. అక్టోబరు 17 న వంద కౌంట్ రొయ్యల ధర మార్కెట్‌లో రూ.220 ఉంటే మంత్రుల కమిటీ రూ.240 మద్దతు ధర ప్రకటించింది. అప్పటి నుంచి వంద కౌంట్ మార్కెట్‌లో రూ.190కి పడిపోయింది.

## రొయ్యల ధర పడిపోతే ఏం చేశారు?

మళ్లీ ఈరోజు మద్దతు ధర కుదించి రూ.210కి కొనితీరాలని మంత్రి సెలవిస్తున్నారు. చట్టం తీసుకొచ్చి, మంత్రులు, సలహాదారులు మీటింగ్ పెట్టిన తర్వాత రొయ్యల ధర రూ.190కి పడిపోతే ఏం చేశారు? చట్టం దేనికి తీసుకొచ్చారు? మీరు ఇందులో ప్రమేయం చేసుకోవాల్సి అవసరం ఏమొచ్చింది? మార్కెట్‌లో కిలో సోయాబీన్ ధర రూ.50 నుంచి రూ.90కి పెరిగిందని టన్ను ఫీడ్ ధర రూ.65,000 నుంచి రూ.85,000కు పెంచారు. నేడు అదే సోయా బీన్ ధర రూ.90 నుంచి రూ.50కి పడిపోయినా రొయ్యల ఫీడ్ ధర ఎందుకుతగ్గడం లేదు? ఫీడ్ పరిశ్రమల నుంచికేజీకి రూ.5 లెక్కనట న్నుకు రూ.5000 వసూళ్లు మొదలుపెట్టారు. అందుకే సోయాబీన్ ధర తగ్గినా ఫీడ్ రేటు తగ్గడం లేదు.

రైతుల నుంచి హేచరీలు, ప్రాసెసింగ్ యూనిట్లపై చట్టం తెచ్చి ఉపయోగం ఏంటి? మార్కెట్‌లో రొయ్యలు కొనే వాళ్లులేని పరిస్థితి నెలకొంది. ఇటీవల గోదావరి జిల్లాలో ఒక రైతు తన రొయ్యలు కొనేవాళ్లు లేరంటూ గ్రామంలో పంచిపెట్టిన దృశ్యాలు చూస్తుంటే రొయ్యల రైతుకు ఎంత కష్టం వచ్చిందో అర్థమౌతుంది.

## నిల్వ చేయడానికి ఇది ధాన్యం కాదు

నిల్వ చేయడానికి ఇది ధాన్యం కాదు. రెండు, మూడు రోజులు ఆలస్యమైతే మోర్టాలిటీ రేటు పెరుగుతుంది. కమిటీ అసలు దేనికి? చంద్రబాబు హయాంలో షరతులు లేకుండా విద్యుత్ సరఫరా యూనిట్ రూ.2 చేయడంజరిగింది. జగన్‌రెడ్డి వచ్చిన తర్వాత రూ.4.50వరకు వసూలుచేస్తున్నారు. రొయ్యల రైతులకు ట్రాన్స్ ఫార్మర్లు పెట్టాలంటే రూ.2 లక్షలు వసూలు చేస్తున్నారు. టీడీపీ హయాంలో ఉచితంగా ఇచ్చాం. ఏరియేటర్ల సబ్సిడీపై రూ.12 వేలకు మేం ఇచ్చాం, మోటార్లు సబ్సిడీపై ఇచ్చాం. రొయ్యల రైతుకు రోజూ నరకంచూపిస్తున్నారు. జగన్‌రెడ్డి నియమించిన కమిటీ రైతులకు నష్టం చేకూరుస్తోంది. ఒక్క రైతు వద్దనైనా రూ.210కి కొనుగోలు చేయించగలరా? ప్రతి ఒక్కరి దగ్గరి నుంచి లంచాలు వసూలు చేయడానికే ఇదంతా చేస్తున్నారు. ధాన్యం రైతులు కుదేలవుతున్నారు. టమోట కేజీ 50 పైసలకు అమ్ము కునే పరిస్థితి ఉంది. రూ.3వేల కోట్లతో ఏర్పాటు చేస్తా మన్న ధరల స్థిరీకరణ నిధి ఏమైంది? రొయ్యల రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉంది. జగన్‌రెడ్డి చర్యలతో వ్యవసాయరంగం తీవ్ర సంక్షోభంలో చిక్కుకుందని, రైతులు అప్పులపాలవుతున్నారని చంద్రమోహనరెడ్డి చెప్పారు.

# టీడీపీ కార్యాలయంలో ఘనంగా మౌలానా ఆజాద్ జయంతి వేడుక

అమరావతి, నవంబరు 11(చైతన్యరథం): దేశంలో విద్యారంగంలో సంస్కరణలకు ఆద్యుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని టీడీపీ ఎమ్మెల్సీ అశోక్ బాబు కొనియాడారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం జరిగిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలో ఆయన మాట్లాడారు.భారతదేశ తొలి విద్యాశాఖ ఓమంత్రిగా ఆజాద్ సేవలను గుర్తు చేసుకున్నారు. దేశంలోని ప్రతిష్టాత్మకమైన విద్యాసంస్థలు ఆజాద్ హయాంలో స్థాపించినవేనని చెప్పారు. టీడీపీ ప్రభుత్వం మైనారిటీల అభివృద్ధికి పెద్దపీట వేసి అనేక సంక్షేమ కార్యక్రమాలు రూపొందించి విజయవంతంగా అమలు చేసినట్లు తెలిపారు. అంతకు ముందు టీడీపీ



నేతలు ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీడీపీ మీడియా కో ఆర్డినేటర్ దారపనేని నరేంద్ర, టీడీపీ ఎన్ఆర్ఐ విభాగం కో ఆర్డినేటర్ చప్పిడి రాజశేఖర్, చిత్తూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్, తెలుగు మహిళ మీడియా కో ఆర్డినేటర్ సందిరెడ్డి గాయత్రి, టీడీపీ కార్యాలయ ఆహ్వాన కమిటీ సభ్యుడు అసన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# లిక్కర్ కుంభకోణానికి కర్త, కర్మ, క్రియ జగన్‌రెడ్డే

- జే ట్యాక్స్ సొమ్ము ఢిల్లీకి తరలింపు
- ధనదాహానికి అల్లుడిని కూడా బలి చేసిన విజయసాయిరెడ్డి
- ఎథిక్స్ కమిటీ నుంచి విజయసాయిరెడ్డిని తొలగించాలి
- అదాన్ కంపెనీ నుంచే లిక్కర్ స్కామ్
- లోపాయకారీ ఒప్పందంతో ఆదాన్‌కు వేల కోట్ల కాంట్రాక్టులు
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణా రెడ్డి



అమరావతి, నవంబరు 11(చైతన్యరథం): రాష్ట్రంలో అడ్డగోలుగా వసూలు చేస్తున్న జే ట్యాక్స్ సొమ్మును ఢిల్లీకి తరలించే కుంభకోణానికి కర్త, కర్మ, క్రియ జగన్ రెడ్డేనని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డి చెప్పారు. మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... ఆంధ్రప్రదేశ్‌లో అక్రమంగా ఇసుక, మద్యం ద్వారా సంపాదిస్తున్న అక్రమ సొమ్ము మొత్తాన్ని తాడేపల్లి ప్యాలెస్ పెద్దలు ఇతర రాష్ట్రాల్లో పెట్టుబడిగా పెట్టిన విషయం ఢిల్లీ మద్యం కుంభకోణంతో బట్టబయలైంది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో అడ్డంగా దొరికిన ట్రైడెంట్ ఛాంపర్, శ్రీ అవంతిక కనస్ట్రక్షన్స్ రెండింటికీ సంబంధం లేదని చెప్పే దమ్ము, ధైర్యం జగన్‌రెడ్డికి ఉన్నాయా? శ్రీ అవంతిక కనస్ట్రక్షన్స్ రాష్ట్రంలో ఇసుక కాంట్రాక్టులు దక్కించుకున్నది వాస్తవం కాదా? ట్రైడెంట్ ద్వారా క్విడ్ ప్రోకో కింద రూ.70 కోట్లు జగన్ రెడ్డికి చెందిన జగతి పబ్లికేషన్స్‌లో పెట్టుబడులుగా పెట్టారు. ఈ ట్రైడెంట్ ఛాంపర్‌ను విజయసాయిరెడ్డి అల్లుడి సోదరుడు పెనాక శరత్ చంద్రారెడ్డి, అల్లుడు పెనాక రోహిత్ రెడ్డిలు స్థాపించడం నిజం కాదా? ఇందులో మెజార్టీ షేర్ హోల్డర్స్ వీరిద్దరే అనేది నిజం కాదా?

## అదాన్ కంపెనీ నుంచే లిక్కర్ స్కామ్

అదాన్ కంపెనీ నుండే రాష్ట్రంలో, దేశంలో లిక్కర్ స్కామ్ జరుగుతోంది. ఒకవైపు దొంగ లిక్కర్ అమ్ముతూ ఆ సొమ్మును ఇతర రాష్ట్రాల్లో పెట్టుబడిగా పెడుతున్నారు. ఎంపీ విజయసాయిరెడ్డికి, అరబిందో కుటుంబానికి ఉన్న సంబంధం అందరికీ తెలిసిందే. విజయసాయిరెడ్డి కుటుంబానికి చెందిన పెనాక శరత్ చంద్రారెడ్డి, పెనాక రోహిత్ రెడ్డిలు అరబిందో ఫార్మాలో హోల్ టైం డైరెక్టర్లు. వైఎస్ కుటుంబానికి అరబిందో కుటుంబానికి 15 సంవత్సరాల నుంచి సంబంధాలున్నాయి.

జగన్‌రెడ్డి క్విడ్ ప్రోకో కేసులో సాక్షి పేపర్, భారతి సిమెంట్స్ కంపెనీకి అక్రమ నగదు లావాదేవీలు జరిగాయని అరబిందో సంస్థపై సీబీఐ, ఈడీ కేసులు నమోదు చేశాయి. దేశంలో వెలుగులోకి వచ్చిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ మొత్తం తాడేపల్లి ప్యాలెస్ నుండే జరుగుతోంది. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో పట్టుబడిన వారంతా ఆంధ్రావారే. అదాన్ డిస్టలరీ ద్వారా వేల కోట్లు ఢిల్లీకి తరలి వెళ్తోంది. దేశ వ్యాప్తంగా చిన్న పానీపూరీ బండి నుంచి పెట్రోల్ బంకుల వరకు అందరూ డబ్బు వద్దు, క్యాష్ లెస్ ముద్దు అంటే జగన్‌రెడ్డి మాత్రం డబ్బే ముద్దంటూ ఇసుక మద్యంలో నగదు లావాదేవీలు నిర్వహిస్తూ జే- ట్యాక్స్ ద్వారా మూడున్నరేళ్లలో మూడున్నర లక్షల కోట్లు సంపాదించాడు. మాఫియా డాన్ జగ్గుభాయ్ (జగన్) వద్ద ఉన్న మూడున్నర లక్షల కోట్ల రూపాయల అవినీతి సొమ్మును బయటికి తీసి ప్రజలకు పంచాలి.

## ఎథిక్స్ కమిటీ నుంచి విజయసాయిరెడ్డిని తొలగించాలి

నీతి, నిజాయితీ, విలువలు కలిగిన వ్యక్తుల్ని ఎథిక్స్ కమిటీలో వేస్తారు. మనీ లాండరింగ్, చీటింగ్ సహా అనేకానేక ఆర్థిక అవకతవకల కేసుల్లో సీబీఐ, ఈడీకి సంబంధించి దాదాపు 14 కేసులు ఎదుర్కొంటున్న విజయసాయిరెడ్డి లాంటి ఎథిక్స్ లేని వ్యక్తిని ఎథిక్స్ కమిటీలో వేయడమే సిగ్గుచేటు. విజయసాయి రెడ్డిని ఎథిక్స్ కమిటీ నుంచి వెంటనే తొలగించాలి. విజయసాయిరెడ్డికి కుటుంబంతో సంబంధాలుండవు. కూతురితో సంబంధం ఉండదు. ఆమె అడ్డగోలుగా దక్కించుకున్న ఆస్తులతో సంబంధం ఉండదు. కేవలం డబ్బుతోనే సంబంధాలుంటాయి. తన ధనదాహానికి అల్లుడిని కూడా బలి చేసిన వ్యక్తి విజయసాయిరెడ్డి.

ఢిల్లీ లిక్కర్ స్కామ్‌కి ఏపీకి సంబంధం లేదని సజ్జల అనడం గుమ్మడికాయ దొంగ భుజాలు తడుము కోవడమే. స్కామ్‌ల వల్ల వచ్చిన కలెక్షన్ చూసుకోవడానికే సజ్జల ఉన్నాడు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ పై సీబీఐ దర్యాప్తు జరిపితే తాడేపల్లి స్కాం బయటపడుతుంది. వైసీపీ నాయకులంతా ఖాళీ అయిపోయినా ఆశ్చర్యపోనవసరంలేదు.

## ఢిల్లీ స్కాంలో ప్రధాన సూత్రధారులు జగన్, విజయసాయి

జగన్‌రెడ్డి లిక్కర్ మాఫియా ఏపీ టు ఢిల్లీ వయా తాడేపల్లి మీదుగా వెళుతోంది. ఈ ప్లాన్ ఎగ్జిక్యూట్ చేసినవారందరినీ అరెస్టు చేయాలి. ఢిల్లీ లిక్కర్ స్కాం లో జగన్‌రెడ్డి, విజయసాయిరెడ్డే ప్రధాన పాత్రధా రులు. విజయసాయిరెడ్డి ఢిల్లీలో కూర్చొని మొత్తం కథ నడిపిస్తున్నారు. ప్రధాని నరేంద్రమోదీ ఢిల్లీ లిక్కర్ స్కాంపై దృష్టి సారించాలి. అరబిందో శరత్‌రెడ్డితో విజయసాయి రెడ్డికి సంబంధం లేదని వైసీపీ నేతలు చెప్పడం హాస్యాస్పదం. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ఉన్నపళంగా రామాయపట్నం పోర్టు, సోలార్ పార్క్, కాకినాడ సెజ్, డీప్ సీ పోర్టు, రాష్ట్ర వ్యాప్తంగా అంబులెన్సుల నిర్వహణ కాంట్రాక్టు వంటివన్నీ అర బిందో కంపెనీకి చెందడం వెనుక విజయసాయిరెడ్డి ప్రలోభాలు లేవని చెప్పగలరా?

సజ్జల రామకృష్ణారెడ్డి ఒక తాబేదారు, సాక్షిలో ఓ ఉద్యోగి. సీబీఐ విచారణ జరిపితే.. దందా మొత్తం నడిపిస్తున్న దొంగలు బయట పడతారు. ఈ వ్యవహా రంలో భాగస్వాములుగా ఉన్న ముగ్గురు ఎంపీల గుట్టు రట్టవుతుంది. హెరిటేజ్‌ను నడిపే బ్రాహ్మణి గురించి మాట్లాడుతారు. అక్రమ పెట్టుబడులు, అడ్డ గోలు నిధుల మళ్లింపుతో నడిపిస్తున్న సిమెంటు ఫ్యాక్టరీలు, సాక్షి పత్రికను నడిపే భారతి గురించి మాట్లాడి తే ఆమె హౌస్ వైఫ్ అంటూ కేసులు పెట్టడానికి ఏపీ పోలీసులు సిగ్గుపడాలి.

## లిక్కర్ స్కామ్‌పై దర్యాప్తు సీబీఐకి అప్పగించాలి

తాడేపల్లి నుంచి ప్రారంభమై ఢిల్లీ వరకు విస్తరించిన జగన్‌రెడ్డి అక్రమ లిక్కర్ స్కామ్‌పై సీబీఐ దర్యాప్తు జరపాలి. ఒక్కొక్కరి బండారం బయటపెట్టాలి. అదాన్ డిస్టలరీలో జగన్‌రెడ్డికి, విజయసాయిరెడ్డికి, పెనాక శరత్‌చంద్రారెడ్డి వాటాల లెక్కలు బట్టబయలు చేయాలి. మోదీ వైజాగ్‌కు రాగానే మోడీ కాళ్లు పట్టుకోవడానికి ఇద్దరు వ్యక్తులు సిద్ధంగా ఉన్నారు. వీరు చేసే యాక్షన్‌కు, దొంగ సినిమా డ్రామాలకు మోడీ లొంగకూడదు. ఆలస్యం చేయకుండా వెంటనే సీబీఐ విచారణకు ఆదేశించాలి. సమాచారం సేకరించి లిక్కర్‌స్కామ్‌ను బయటికి తీసిన వారికి ధన్యవాదాలు. నీతి, నిజాయితీ, ధర్మం తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం. జగన్‌రెడ్డి తన అధికార బలంతో పెట్టే తప్పుడు కేసులకు టీడీపీ కార్యకర్తలు, నాయకులు భయపడరని ఆనం వెంకట రమణారెడ్డి స్పష్టం చేశారు.

## లోపాయకారీ ఒప్పందంతో ఆదాన్‌కు రూ.2,400 కోట్ల కాంట్రాక్టులు

ఏపీలో నూతన మద్యం పాలసీ ప్రకటించిన తర్వాత ఆదాన్ డిస్టిలరీస్ కంపెనీ పెట్టి మద్యం అక్రమ దందాకు జగన్‌రెడ్డి తెరలేపారు. ఒక్క సీసా ఉత్పత్తిచేసే సామర్థ్యం కూడా లేని ఆదాన్‌కు మూడున్నరేళ్లలో రూ.2400 కోట్ల విలువైన కాంట్రాక్టులు ఇవ్వడం లోపాయికారి ఒప్పందం కాదా? అదాన్‌లో డైరెక్టర్లుగా ఉన్న కాశీచాయనుల శ్రీనివాస్, ముప్పిడి అనిరుధ్‌రెడ్డి విజయసాయిరెడ్డికి సన్నిహితులు కాదా? కాశీచాయనుల శ్రీనివాస్ ట్రైడెంట్‌లో కూడా డైరెక్టర్‌గా ఉన్నారు. అదాన్‌లో మరో డైరెక్టర్ ముప్పిడి అనిరుద్‌రెడ్డి జగన్‌రెడ్డి ఐటీ సలహాదారులు కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి తోడల్లుడు అనేది నిజం కాదా? కాశీచయనుల శ్రీనివాస్‌కు ఆదాన్ డిస్టలరీకి రూ.10 కోట్లు రుణం ఇచ్చే స్థోమత ఎక్కడిది? ఆ నిధులు ఎక్కడి నుంచి వచ్చాయన్నదీ విచారించాలి. అదాన్ డిస్టిలరీకి జీఎస్టీ ఉండదు, బిల్లులు ఇవ్వరు.

### దళితులపై జగన్ సర్కారు దమనకాండకు నిరసనగా

# రాష్ట్రవ్యాప్తంగా దళిత సమరభేరి ర్యాలీలు

**టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎస్ రాజు**



విజయవాడ (చైతన్యరథం), నవంబర్ 11: రాష్ట్రవ్యాప్తంగా జగన్ ప్రభుత్వ దళిత వ్యతిరేక విధానాలపై తిరుగుబాటు పోరాటంలో భాగంగా తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో జోన్-3 ఎస్సీ సెల్ కార్యవర్గ సమావేశం విజయవాడ లీలా గ్రాండ్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, మాజీమంత్రి నక్కా ఆనంద్ బాబు, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, పామర్రు ఇన్ చార్జి వర్ల కుమార్ రాజా, నందిగామ మాజీ ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య, స్వామి దాస్, తిరువూరు ఇంచార్జ్ దత్తు, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు, పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఎమ్మెస్ రాజు మాట్లా డుతూ జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా దళితులపై దాడులు, దళిత మహిళలపై అత్యాచారాలు నిరంతరం కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. జగన్ సర్కారు దళిత సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి దళితుల రక్షణ కోసం ఉన్న చట్టాలను నిర్వీర్యం చేయడమే కాకుండా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని దళితుల మీదే ప్రయోగించి అపహాస్యం చేసిందని అన్నారు. రద్దు చేయబడిన 29 దళిత సంక్షేమ పథకాలు తక్షణమే అమలు చేయాలని ఎస్సీ కార్పొరేషన్కి వేల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించాలని, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ దళిత వ్యతిరేక విధానాలపై జగన్ ప్రభుత్వం పైన తిరుగుబాటు పోరాటంలో భాగంగా జోన్లవారీగా దళిత సమరభేరి ర్యాలీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 24వ తేదీ తిరుపతి, 28వ తారీకు కాకినాడ, డిసెంబర్ ఐదో తారీకు విజయవాడ, ఏడు విశాఖ పట్నం, 12వ తేదీ అనంతపురంలో వేలాది మంది దళితులతో కవాతు చేస్తూ సమరభేరి ర్యాలీలు నిర్వహించి, సంక్రాంతి తర్వాత జై భీమ్ - జై టిడిపి పేరుతో మాల మాదిగ రెల్లి వాడల్లో ప్రచారం నిర్వహిస్తామని ఎంఎస్ రాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంటు ప్రధాన కార్యదర్శి వాసం మునయ్య, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు అఖిల్ కోడూరి, విజయవాడ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు దానియల్, మచిలీపట్నం ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆదినారాయణ, గుంటూరు జిల్లా పార్లమెంటు ఎస్సీ సెల్ అధ్యక్షులు మైనర్ బాబు, నరసరావుపేట పార్లమెంటు ఎస్సీ సెల్ అధ్యక్షులు కుమార్ సాతులూరి, బాపట్ల పార్లమెంటు ఎస్సీ సెల్ అధ్యక్షులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల ద్రోహి, నయవంచకుడు జగన్‌రెడ్డి

### బాదుడే... బాదుడులో యువనేత కోడెల శివరామ్




నరసరావుపేట, నవంబరు 11(చైతన్యరథం): బీసీల ద్రోహి, నయవంచకుడు జగన్‌రెడ్డి అని తెలుగు దేశంపార్టీ యువనేత డాక్టర్ కోడెల శివరామ్ మండి పడ్డారు. రాజుపాలెం మండలం కోటనేమలిపురి గ్రామంలో శుక్రవారం అట్టహాసంగా జరిగిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఆయన మాటలు యథాతథంగా.. ఒక్కఛాన్స్ ఇవ్వండి ఆంధ్ర రాష్ట్రాన్ని మార్చి చూపిస్తానని జగన్‌రెడ్డి కల్ల బొల్లి మాటలు చెప్పి ప్రజలను మోసం చేశాడు. జగన్ రెడ్డీ నిన్ను నమ్మం. పెంచిన చార్జీలపై రాష్ట్రవ్యాప్తంగా నిరసన వ్యక్తం చేస్తున్నారు. కేవలం ఒక్కఛాన్స్ ఇవ్వండి రాష్ట్రాన్ని మార్చేస్తానని చెప్పిన జగన్ రెడ్డి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడు. ప్రజల నెత్తిన మోయలేని భారాన్ని వేశాడు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రంలో అభివృద్ధి మాత్రమే జరిగేదని, కానీ నేడు జగన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేవలం అవినీతి మాత్రమే జరుగు తుంది. రాష్ట్రంలో జరుగుతున్న ప్రజా వ్యతిరేక పరిపాలనను ప్రజలంతా గమనిస్తున్నారు. వచ్చేఎన్నికల్లో ఓటు అనే ఒక ఆయుధంతో జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలు గద్దె దింపుతారు. ప్రజలు చంద్రబాబు నాయకత్వాన్ని కోరుకుంటున్నారు. ఇటీవల రాష్ట్రంలో జరుగుతున్న పరిపాలనను గమనిస్తే ఎవరైతే ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండకడుతున్నారో వారిని జగన్‌రెడ్డి అక్రమ అరెస్టులు పేరుతో పైశాచిక ఆనందం పొందుతున్నాడు.

**అయ్యన్నపాత్రుడి అరెస్టు హేయమైన చర్య**

ఇటీవల రాష్ట్ర మాజీ మంత్రి, పార్టీ సీనియర్ నాయకులు అయ్యన్నపాత్రుని అక్రమంగా అరెస్టు చేయటం హేయమైన చర్య. కేవలం ఒక్క బీసీలనే కాక ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలను కూడా పూర్తిస్థాయిలో జగన్‌రెడ్డి ప్రభుత్వం మోసం చేస్తోంది. అంతకు ముందు గ్రామ తెలుగుదేశంపార్టీ కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా విచ్చిన డాక్టర్ కోడెల శివరాంకు గ్రామస్థులు, మహిళలు పెద్ద ఎత్తున మంగళ హారతులతో సాదర స్వాగతం పలికారు.

### అమరావతి భూములపై విచారణకు

# సుప్రీం కోర్టు అంగీకారం

**విచారణ 16కు వాయిదా**

న్యూఢిల్లీ, నవంబరు 11 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని నిర్మాణం కోసం గత ప్రభుత్వ హయంలో జరిగిన అమరావతి భూసమీకరణలో అక్రమాలు జరిగినట్లు వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు జరిపేందుకు అనుమతించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు శుక్రవారం విచారణ చేపట్టింది. ఈ భూముల వ్యవహారంపై దర్యాప్తు జరిపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేసింది. అయితే, దానిపై హైకోర్టు స్టే విధించింది. దీనిని సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ ఎంఆర్ షా, జస్టిస్ ఎంఎం సుందరేశ్‌తో కూడిన ధర్మాసనం తదుపరి విచారణను ఈ నెల 16కు వాయిదా వేసింది. గత ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలను తదనంతర ప్రభుత్వాలు సమీక్షించవచ్చా? లేదా? అన్న అంశం చాలా పెద్దదని సుప్రీంకోర్టు తెలిపింది. దీనిపైన పూర్తి స్థాయిలో విచారణ జరగాలని, అందుకే విచారణను వాయిదా వేస్తున్నట్లు ధర్మాసనం పేర్కొంది.

**లోకేష్ పాదయాత్ర ప్రకటనతో**

# తాడేపల్లి గ్యాంగ్‌లో వణుకు

**తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు డూండీ రాకేష్**



అమరావతి, నవంబరు 11(చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర ప్రకటనతో తాడేపల్లి గ్యాంగ్‌లో వణుకు మొదలైందని టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు డూండీ రాకేష్ అన్నారు. లోకేష్ పాదయాత్రతో తాడేపల్లి నియంతృత్వ కోట కూలడం ఖాయమని శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో హెచ్చరించారు. లోకేష్ పాదయాత్రతో రాష్ట్రంలో నవశఖం ప్రారంభం కాబోతోందన్నారు. జగన్‌రెడ్డి నీ అరాచకం అంతు చూసేందుకు యోధుడు అడుగేస్తున్నాడని హెచ్చరించారు. లోకేష్ పాదయాత్ర వార్త విన్నాక బ్లూ బిల్లీ పుట్స్ మానసిక స్థితి తలచుకుంటే జాలి వేస్తోందని పేర్కొన్నారు. కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు జగన్ బాధితుల్ని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఫేక్ రెడ్డి ఫేక్ హామీల గుట్టు బట్టబయలు చేస్తామని డూండీ రాకేష్ హెచ్చరించారు.

# వందేభారత్ ఎక్స్ ప్రెస్‌కు కుప్పంలో హాల్ట్ ఇవ్వండి

## రైల్వే కమర్షియల్ జిఎంకు కుప్పం టిడిపి నేతల వినతి



కుప్పం(చైతన్యరథం), నవంబర్ 11: బెంగుళూరులో ప్రధాని మోడీ చేతులమీదుగా ప్రారంభించిన ప్రతిష్టాత్మక వందేభారత్ ఎక్స్ ప్రెస్ రైలుకు కుప్పంలో హాల్టు కేటాయించాలని టిడిపి నేతలు రైల్వే ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. ప్రధాని చేతులమీదుగా ప్రారంభమైన తర్వాత బెంగుళూరులో బయలుదేరిన వందేభారత్ ఎక్స్ ప్రెస్ కుప్పం రైల్వేస్టేషన్‌లో కొద్దిసేపు ఆగింది. ఈ సమయంలో రైలు నుంచి దిగిన కమర్షియల్ జనరల్ మేనేజర్‌ను పూలమాలలతో అభినందించిన టిడిపి నేతలు ఆయనకు వినతిపత్రం సమర్పించారు. రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను ఉద్దేశించిన రాసిన లేఖను రైల్వే కమర్షియల్ జిఎంకు అందజేశారు. మైసూర్-బెంగళూరు-చెన్నై నడుమ నడిచే వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు కుప్పం స్టేషన్‌లో హాల్ట్ ఏర్పాటుచేస్తే పలువురు విద్యార్థులు, సామాన్య ప్రజలు, వ్యాపారులకు సౌలభ్యంగా ఉంటుందని వారు తెలిపారు. కుప్పం పట్టణం ఆంధ్ర-తమిళనాడు సరిహద్దుల్లో ఉందని, ఆంధ్ర-కర్ణాటక సరిహద్దులకు ఎగువనఉందని అన్నారు. ఫలితంగా విద్య, ఆరోగ్యం, వ్యాపారం, వ్యవసాయం తదితర అవసరాల నిమిత్తం చాలామంది ప్రజలు కుప్పం నుంచి తరచూ బెంగుళూరు, చెన్నయ్‌లకు వెళుతూ ఉంటారని తెలిపారు. ఆ నగరాలకు కుప్పం నుంచి రోడ్డు కనెక్టివిటీ అంతంతమాత్రంగానే ఉంది. కుప్పం, పరిసర ప్రాంతాల ప్రజలకు బెంగళూరు-చెన్నై రైలు మార్గం వరంలా ఉంది. ఈ, రైలు మార్గం ద్వారా బయట ప్రపంచంతో కుప్పానికి అనుసంధానానికి రైళ్లు ప్రధాన వనరుగా ఉన్నాయి. కుప్పం పట్టణంలో ఒక వైద్య కళాశాల ఉంది. ఇందులో భారతదేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు విద్యనభ్యసించడమే గాక ఇతర ప్రాంతాల వైద్యులు ఇక్కడ ఉంటున్నారు. కుప్పంలో ఉన్న ద్రావిడ విశ్వవిద్యాలయంలో సుమారు ఐదు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు, పరిశోధకులు విద్యాభ్యాసం చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో,మైసూర్-బెంగళూరు-చెన్నై వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కి కుప్పం రైల్వే స్టేషన్‌లో స్టాపేజ్ ఏర్పాటుచేస్తే ఆయావర్గాలకు సౌలభ్యంగా ఉంటుంది. వందే భారత్ ఎక్స్ ప్రెస్‌కు కుప్పం వద్ద స్టాపేజ్ మంజూరు చేయడం వల్ల కుప్పం పట్టణం, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు రైల్వేల ద్వారా వివిధ పనులపై ఆయా నగరాలకు వెళతారు. ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను దృష్టిలో ఉంచుకొని వందేభారత్ రైలుకు కుప్పం రైల్వే స్టేషన్‌లో స్టాపేజ్ కల్పించాల్సిందిగా విజ్ఞప్తిచేశారు.

# సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌వా... వైసిపి కార్యకర్తవా?

### కక్షఉంటే నాపై తీర్చుకోండి... కార్యకర్తల జోలికొస్తే ఊరుకోను

### ధర్మవరం సిఐ రాజాపై పరిటాల శ్రీరామ్ ఆగ్రహం ● గాయపడిన కార్యకర్తలకు పరామర్శ



ధర్మవరం (చైతన్యరథం), నవంబర్ 11: అమాయకులను కాదు.. కక్ష ఉంటే నన్ను కొట్టాలని సీఐ రాజా తీరుపై ధర్మవరం ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్ ఆగ్రహం చేశారు. కేసుల రాజీ అంటూ పిలిచి థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తారా, కేవలం నన్ను కలిసినందుకే సీఐ ఇలా విచక్షణా రహితంగా కొట్టారు, దీని పై జిల్లా ఎస్పీ కఠినచర్యలు తీసుకోవాలి.. లేని పక్షంలో న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు. ధర్మవరం 2వ పట్టణ సీఐ రాజా తీరుపై నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ కేసు విషయంలో సీఐ పిలుస్తున్నారంటూ ధర్మవరం 37వ వార్డ్ రామ్‌నగర్‌కు చెందిన టీడీపీ కార్యకర్తలను పోలీసులు స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఈ క్రమంలో టీడీపీ కార్యకర్తలు హరీష్, మంజు, చంద్రశేఖర్, వెంకటేష్, సూరి, వెంకటరాముడులను సీఐ రాజా విచక్షణారహితంగా చితకబాదాడు. పరిటాల శ్రీరామ్‌ను ఎందుకు కలిశారంటూ సీఐ తమను చితక బాదారంటూ కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. సీఐ చేతుల్లో గాయపడ్డ ఒక టీడీపీ కార్యకర్తకు చేయి విరిగింది. విషయం తెలుసుకున్న శ్రీరామ్ శుక్రవారం ధర్మవరం వెళ్లారు. బాధితుల ఇంటికి వెళ్లి పరామర్శించారు. అసలు స్టేషన్ కు ఎందుకు వెళ్లాల్సి వచ్చింది. సీఐ ఎందుకు కొట్టారని ఆరా తీశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ సీఐ రాజా తీరు మొదటి నుంచి ఇలానే ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో చెన్నేకొత్తపల్లిలో పని చేసిన సమయంలో ఒక చిన్న కేసులో కూడా కొందరు అమాయకుల పట్ల ఇలానే వ్యవహరించారని గుర్తు చేశారు. అప్పట్లో పోస్టింగ్ విషయంలో తమ వద్దకు వచ్చారని.. మేము ఆయ నకు సహకరించని విషయం మనసులో పెట్టుకున్నా రన్నారు. అందుకే కేసుల విషయంలో రాజీ అంటూ స్టేషన్‌కు పిలిపించి ఇలా చితకబాదారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఐ రాజాకు కోపం ఉంటే నన్ను కొట్టాలని అప్పుడు పరిస్థితి ఎలా ఉంటుందో చూసేవారన్నారు. ధర్మవరంలో సెటిల్మెంట్లు, భూదందాలు చేస్తున్న వారి పట్ల ఇలా వ్యవహరిస్తే బాగుంటుందని శ్రీరామ్ హితవు పలికారు. వైసీపీ కార్యకర్తల కంటే ఎక్కువగా ఆ పార్టీ కోసం పని చేస్తున్నారని.. ఖాకీ చొక్కా తీసేసి వైసీపీ కండువా కప్పుకోవాలని సూచించారు. చట్టాన్ని అతిక్రమించి అమాయకులను విచక్షణా రహితంగా కొట్టారని దీనిపై జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## బొకే ఎవరైనా ఇస్తారు హెూదా అడిగే దమ్ముందా?

### తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు

అమరావతి, నవంబరు 11 (చైతన్యరథం): విశాఖ వచ్చే ప్రధానికి బొకే ఎవరైనా ఇస్తారని, ప్రత్యేకహెూదా కావాలని వినతిపత్రంఇచ్చే దమ్ముందా అని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు జగన్‌రెడ్డిని ప్రశ్నించారు. కేంద్రం మెడలు వంచి సాధిస్తామన్న ప్రత్యేక హెూదా ఏమైందో యువతకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక హెూదా, విభజన హామీలపై కేంద్రాన్ని ఎందుకు నిలదీయటం లేదని ఆయన ప్రశ్నించారు. మూడున్నరేళ్లలో కేంద్రంనుంచి సాధించేంటని అడిగారు. మీ స్వార్థం కోసం యువత భవిష్యత్‌ని బలి పెడతారా అని శ్రీరామ్ చినబాబు అడిగారు.

తెలంగాణం

తెలంగాణ తెలుగు దేశం పార్టీ

# వచ్చే ఎన్నికలకు
# పార్టీని సంసిద్ధం చేస్తాం!

- నాయకుల తయారీ కార్ఖానా తెలుగుదేశం!
- నాయకులు వెళ్లిపోయినా కేడర్ చెక్కుచెదర్లేదు
- పార్టీ పటిష్టతకు క్షేత్రస్థాయిలో విస్తృత పర్యటనలు
- సమస్యలపై ప్రజలకు అండగా పోరాడతాం
- టి.టిడిపి అధ్యక్షుడు జ్ఞానేశ్వర్ ముదిరాజ్



(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - హైదరాబాద్)

తెలుగుదేశంపార్టీ తెలంగాణ నూతన అధ్యక్షుడిగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలిసారిగా శుక్రవారం హైదరాబాద్ ఎన్టీఆర్ భవన్‌లో మీడియాతో ఇష్టాగోష్టి నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియా మిత్రులు అడిగిన ప్రశ్నలకు సమాధానివ్వడమేగాక రాబోయేకాలంలో తెలంగాణా లో పార్టీబలోపేతానికి తీసుకోనున్న చర్యలను వివరించారు. ఇష్టాగోష్టిలో జ్ఞానేశ్వర్ ఏమన్నారో ఆయన మాటల్లోనే...!

## నాయకులు వెళ్లినా కేడర్ చెక్కుచెదరలేదు!

తెలంగాణాలో తెలుగుదేశం ఉందా అనే వారికి నిన్నటి ప్రమాణ స్వీకార సభే జవాబు, వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన జనమే టిడిపిపై ప్రజల్లో ఉన్న నమ్మకానికి నిదర్శనం..ప్రమాణ స్వీకారోత్సవాన్ని విజయవంతం చేసిన వారందరికీ ధన్యవాదాలు. తెలుగుదేశం పార్టీని తెలంగాణా ప్రజలు 40ఏళ్లుగా గుండెల్లో పెట్టుకుని కాపాడారు, అలాంటి ప్రజల పట్ల మా పార్టీకి పూర్తి బాధ్యత ఉంది. పార్టీకి పటిష్టమైన కార్యకర్తల యంత్రాంగం ఉంది. నాయకులు దూరమైనా కొత్త నాయకత్వం తయారీ కష్టమేమీ కాదు. నాయకుల తయారీ కారా? నా తెలుగుదేశంపార్టీ. పార్టీ కమిటీల్లో ఖాళీలను వెంటనే భర్తీచేస్తాం,అన్నిస్థాయిల్లో పార్టీని పటిష్టంచేస్తాం. అందరితో మాట్లాడతా, జనరల్ బాడీ సమావేశం పెడతాం, నూటికి నూరుశాతం పార్టీ అభివృద్ధికోసం పనిచేస్తా..క్షేత్రస్థాయిలో తెలుగుదేశం పార్టీని పటిష్టం చేయడమే నా ముందున్న లక్ష్యం. పార్టీలో ప్రతి నాయకుడు, కార్యకర్త యోగక్షేమాలను తెలుసుకుంటా. కుటుంబ సభ్యుల్లాగా అందరినీ కలుపుకుపోతాం. అక్కడక్కడా సమస్యలున్నా వాటిని చక్కదిద్దడం పెద్ద కష్టమేం కాదు. తెలిసీ తెలియక కొన్ని జరుగుతున్నాయి, అన్నింటినీ సరిదిద్దుతాం.

## పాత, కొత్తలతో పటిష్టం చేస్తాం!

ఏజిల్లాలో ఏఏ సమస్యలున్నాయో వాటిని ముందు గుర్తిస్తాం. సమస్యలపై సకాలంలో స్పందిస్తూ సత్వర పరిష్కారానికి కృషిచేస్తాం. క్రమం తప్పకుండా పార్టీ సమీక్షలు,సంస్థాగత సమావేశాలు నిర్వహిస్తాం. నిరంతరం జనంలోనే ఉంటాం.. కార్యకర్తల కష్టసుఖా ల్లో పాలుపంచుకుని వారికిఅండగాఉంటా.. తెలుగుదేశం పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తా. పార్టీలో ఇప్పుడు ఉన్నోళ్లు, పోయినోళ్లూ అందరూ నాకు మంచి మిత్రులే. ఎవరేంటో నాకు బాగా తెలుసు. ఉన్నోళ్లను కలుపుకొని ముందుకు సాగుతా,వదిలి వెళ్లిపోయినోళ్లనూ కూడా గౌరవంగా ఆహ్వానిస్తున్నాం.పార్టీకి మంచి జరుగుతుందనుకుంటే ఎవరినైనా స్వాగతిస్తాం,మార్పులు, చేర్పులు ఎప్పుడూ ఉండేవే.. అంతా మంచే జరుగుతుందని మా నమ్మకం... కొన్ని ప్రాంతాల్లోపార్టీ స్తబ్ధత ఉన్నమాట వాస్తవమే... అక్కడ ఎందుకు అలా ఉందో అధ్యయనంచేసి యాక్టివేట్ చేయడానికి కృషిచేస్తాం.

## క్షేత్రస్థాయిలో పర్యటిస్తా!

పార్టీని బలోపేతం చేయడమే ఇప్పుడు నాముందున్న కర్తవ్యం...రాబోయే కాలంలో రోడ్‌మ్యాప్ ఇస్తాం, ప్రోగ్రామ్‌లు ఇస్తాం. జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాలు... అన్నీ పర్యటిస్తా. ప్రజల కళ్ల ముందే టిడిపి చేసిన అభివృద్ధి పనులున్నాయి. ఎన్టీఆర్, చంద్రబాబు చేసిన సంక్షేమ ఫలితాలు ప్రతి కుటుంబంలో ఉన్నాయి. రంగారెడ్డి జడ్పీ ఛైర్మన్‌గా పనిచేసిన 5ఏళ్లలో మీడియా సహకారంతోనే అనేక అభివృద్ధి పనులు చేయగలిగాం. పార్టీ అధ్యక్షుడిగా కూడా అంతకుమించిన సహకారాన్ని మీనుంచి ఆశి స్తున్నాను. టిడిపికి తెలంగాణలో పూర్వవైభవం తెచ్చేం దుకు మీ అందరి సహాయ,సహకారాలు కావాలి.అట్టడగువర్గాల ప్రజల్లో టిడిపి అంటే అభిమానం ఉంది, విశ్వాసం ఉంది. 93 కులాలను గతంలో ఏకం చేసిన అనుభవం ఇప్పుడు ఉపకరిస్తుంది. సబ్బండ వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తాం. నిన్నటి ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రజలు పెద్దఎత్తున తరలిరావడం శుభారంభం.. ఇదే స్ఫూర్తితో పార్టీని క్షేత్రస్థాయిలో పటిష్టం చేస్తాం.

## ప్రజాపోరాటాలతో ముందుకెళ్తాం!

సభ్యత్వ నమోదు ముమ్మరం చేస్తాం, సంస్థాగత నిర్మాణం,సబ్బండవర్గాల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మా పనితీరు ఉంటుంది. ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలపై ప్రజాపోరాటాలతో జనంలోకి వెళ్తాం. టిఆర్ఎస్ పోయి బిఆర్ఎస్‌గా మారితే అన్ని సమస్యలూ పరిష్కారమైనట్లేనా? టిడిపి జెండా కనబడగానే గుండెలకు హత్తుకుని ఆదరిస్తున్నారు. జనంలో టిడిపిపై అభిమానం ఉంది,దానిని తట్టిలేపడమే నాబాధ్యత. గత 8ఏళ్లలో రైతులు, కార్మికులు,యువత, మహిళలు, బడుగు బలహీన వర్గాలు... సబ్బండ వర్గాలన్నీ సమస్యల్లో ఉన్నాయి. బాధిత ప్రజలకు న్యాయం చేసేలా మా ప్రజాపోరాటాలు ఉంటాయి. ఎన్నికలకు ఎంతో వ్యవధిలేదు, ఈ లోపే వీటన్నింటినీ చక్కదిద్దుకుంటాం, పూర్తిస్థాయిలో పార్టీని సంసిద్ధం చేస్తాం. కార్యకర్తలు, నాయకులను సమాయత్తం చేస్తామని కాసాని జ్ఞానేశ్వర్ పేర్కొన్నారు.

# నేటి యువత కల 654321

- నెరవేరాలంటే టిడిపితోనే సాధ్యం
- ఆకట్టుకున్న నర్సిరెడ్డి ప్రసంగం

హైదరాబాద్(చైతన్యరథం), నవంబర్ 11: కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ప్రమాణ స్వీకారం సందర్భంగా తెలుగుదేశం జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి ఇచ్చిన ప్రసంగం ఆహుతులను ఆకట్టుకుంది. తెలుగుదేశం పార్టీ పునర్నిర్మాణానికి కార్యకర్తలు పునరంకితం కావాలంటూ ఆయన చెప్పిన మాటలు కార్యకర్తల్లో ఉత్సాహం పరవళ్లు తొక్కించాయి. 654321 అనేది నేటియువతరంకల అంటూ ఆ కలసాకారం చంద్రబాబుతోనే అది సాధ్యమని సరికొత్త నిర్వచనం చెప్పి అందరినీ ఆకట్టుకున్నారు.



6 అంటే ఆరంకెల జీతం, 5 అంటే వారానికి 5రోజులు పనిదినాలు, 4 అంటే నాలుగు చక్రాల వాహనం, 3 అంటే త్రిబుల్ బెడ్ రూమ్ ఇల్లు, 2 అంటే ఇద్దరు పిల్లలు, 1 అంటే ఒకే భార్య అని చెబుతూ... ఇవన్నీ ఉండాలంటే ఐటీ ఉద్యోగం ఉండాలి, ఐటి ఉండాలంటే చంద్రబాబు ఉండాలంటూ అంకెలతో ఆసువుగా సాగిన నర్సిరెడ్డి ప్రసంగం అందరినీ ఆకట్టుకొంది. బడుగు బలహీన వర్గాల గొంతుకైన ఈ పార్టీని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. ఈ గడ్డపై తెలుగుదేశం పార్టీ అవసరం ఉంది ఉంది అంటూ నర్సిరెడ్డి ఘంటాపథంగా నొక్కిచెప్పారు. నర్సిరెడ్డి ప్రసంగంతో కాసాని ప్రమాణస్వీకారానికి హాజరైన కార్యకర్తలంతా కేరింతలు కొట్టారు. చంద్రబాబుతో సహా వేదికపై ఉన్న నాయకులంతా ప్రశంసించారు.

జాతీయం
NATIONAL NEWS

# రాజీవ్ హత్యకేసులో దోషులను విడుదల చేయండి

## సుప్రీం కోర్టు ఆదేశం ◆ తప్పుపట్టిన కాంగ్రెస్

### మాకు న్యాయం ఎక్కడ?: బాంబుదాడిలో గాయపడిన పోలీస్ అధికారిణి



న్యూఢిల్లీ, నవంబరు 11 : మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్య కేసులో జీవిత ఖైదు అనుభవిస్తున్న ఆరుగురు దోషులు ఎస్.నళినీ శ్రీహరన్, జయకుమార్, ఆర్పీ రవిచంద్రన్, రాబర్ట్ పయస్, సుధేంద్ర రాజా, శ్రీధరన్‌లను ముందస్తుగా విడుదల చేయాలని సుప్రీంకోర్టు శుక్రవారం ఆదేశించింది. ఈ కేసులో దోషుల్లో ఒకరైన ఏజీ పెరరివలన్ విషయంలో 2022 మే 18న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు వీరి విషయంలోనూ సమానంగా వర్తిస్తుందని జస్టిస్‌లు బీఆర్ గవాయ్, బీవీ నాగరత్నలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. సుప్రీంకోర్టు సంచలన తీర్పుతో రాజీవ్ గాంధీ హత్య కేసులో జీవిత ఖైదు అనుభవిస్తున్న అందరికీ జైలు జీవితం నుంచి విముక్తి లభించింది. వీరంతా 1991 నుంచి 30 ఏళ్లకుపైగా జైలు శిక్ష అనుభవిస్తున్నారు. జైలులో వీరి మంచి నడవడికతో కూడిన ప్రవర్తన, వేర్వేరు డిగ్రీలు సాధించడాన్ని అత్యున్నత న్యాయస్థానం గుర్తించింది. వీరిని జైలు నుంచి విడుదల చేయాలని 2018సెప్టెంబరు 9న తమిళనాడు రాష్ట్ర మంత్రి వర్గం సిఫారసు చేసింది. తమకు శిక్ష తగ్గించాలని ఆ రాష్ట్ర గవర్నర్‌కు దోషులు విజ్ఞప్తిచేశారు. వీటిని పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు మంత్రివర్గ అభిప్రాయానికి గవర్నర్ కట్టు బడి ఉండవలసి ఉంటుందని పేర్కొంది. ప్రస్తుతం పెరోల్‌పై ఉన్న నళిని పిటిషన్‌ను మద్రాస్ హైకోర్టు తోసిపుచ్చింది. అనంతరం ఆమె సుప్రీంకోర్టును ఆశ్రయించారు. 30సంవత్సరాలకు పైగా జైలు శిక్ష అను భవించిన ఏజీ పెరరివలన్‌ను విడుదల చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించడంతో నళిని ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు.

1991 మే 21న చెన్నైకి 50 కిలోమీటర్ల దూరంలోని శ్రీపెరుంబదూర్‌లో ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న రాజీవ్ గాంధీ రాత్రి 10.20 గంటల సమయంలో ఆత్మాహుతి దాడిలో మృతి చెందారు. ఆయనతోపాటు ఎల్‌టీటీఈకి చెందిన మహిళా ఆత్మాహుతి బాంబర్ థాను, ఎల్టీటీఈ సానుభూతిపరుడు హరిబాబు అనే ఫోటోగ్రాఫర్, 9మంది పోలీసులు, మరో అయిదుగురు మొత్తం 17మంది ప్రాణాలు కోల్పోయారు. 45 మంది గాయపడ్డారు. హత్యతో సంబంధమున్న ఏడుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారిలో ఒకరైన నళిని ఆ సమయంలో గర్భవతి. ఆ తరువాత ఆమె జైలులోనే ఆడ బిడ్డకు జన్మనిచ్చింది.

### మాకు న్యాయం ఎక్కడ?

ఆ రోజు బాంబుదాడిలో చనిపోయిన, గాయపడిన వారికి న్యాయం ఎక్కడ జరిగిందని బాంబు దాడిలో గాయపడి, ఇప్పటికీ చికిత్స పొందుతూ ఇటీవల పదవీవిరమణ చేసిన మహిళా పోలీస్ అధికారిణి అనసూయ డైసీ ఎర్నెస్ట్ ప్రశ్నిస్తున్నారు. సుప్రీంకోర్టు తీర్పుపై ఆమె స్పందిస్తూ టెర్రరిస్టులను టెర్రరిస్టు చట్టాల ప్రకారం చూడాలని, సాధారణ నేరస్థులుగా పరిగణించకూడదని అన్నారు.

### తీర్పును తప్పుపట్టిన కాంగ్రెస్

కాగా,రాజీవ్‌గాంధీ హత్యకేసులో యావజ్జీవ కారాగార శిక్ష అనుభవిస్తున్న ఆరుగురు దోషులను ముందస్తుగా విడుదల చేయాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలను కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్ జైరాం రమేష్ తప్పుపట్టారు. ఇది ఆమోదయోగ్యం కాదని, భారతదేశ స్ఫూర్తికి అనుగుణంగా వ్యవహరించలేదని ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

# తమిళనాడులో భారీ వర్షాలు

### 14 జిల్లాల్లో పాఠశాలలకు సెలవు

చెన్నై, నవంబరు 11: గత కొద్ది రోజులుగా తమిళనాడు రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఎడతెరిపిలేని వర్షాలతో లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయమయ్యాయి. భారీ వర్షాలతో జనజీవనం స్తంభించి పోయింది. పలుచోట్ల పంటపొలాలు నీటమునిగాయి. రోడ్లపై భారీగా వరదనీరు చేరడంతో ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. దీంతో వాహనదారులు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. చెన్నైలో గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి రోడ్లన్నీ జలమయమయ్యాయి. డ్రైనేజీలు పొంగి పొర్లుతున్నాయి. పలుకాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. వర్షం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున 14జిల్లాల్లోని పాఠ శాలలు, కళాశాలలకు శుక్రవారం ప్రభుత్వం సెలవు ప్రకటించింది.



చెన్నైతో పాటు తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్పట్టు, రాణీపేట్, వెల్లూరు, సాలెం నాగపట్నం తదితర జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఆ జిల్లాల్లో రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదైంది. ఇంతటి వర్షపాతం 30ఏళ్లలో ఇదే మొదటిసారి అని అధికారులు చెబుతున్నారు. మరోవైపు పొన్నేరి, అవడి ప్రాంతాల్లో ఏకధాటిగా కురుస్తున్న వానలకు ప్రజలు అల్లాడి పోతున్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడన ద్రోణి ప్రభావంతో తమిళనాడు, పుదుచ్చేరిలలో భారీ నుంచి అతి భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని చెన్నై వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సముద్రంలో అలల ఉధృతి నేపథ్యంలో మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దని సూచించింది.



### నీటమునిగిన ఆలయంలోనే పెళ్లిళ్లు

ఓ పక్క భారీ వర్షాలు కురుస్తున్నా, పెళ్లిళ్లు మాత్రం ఆగలేదు. చెన్నై పులియంతోప్ ప్రాంతంలోని ఆంజనేయర్ ఆలయంలో శుక్రవారం ఐదుపెళ్లిళ్లు జరిగాయి. అయితే, ముందుగా నిర్ణయించిన ముహూర్తం కంటే కాస్త ఆలస్యంగా జరిగాయి. వధువరులు ధైర్యం చేసి నీట మునిగిన ఆలయంలోకి గొడుగులువేసుకుని మరీ నడుచుకుంటూ వెళ్లారు. పెళ్లి తంతు తర్వాత దేవుడ్ని దర్శించుకున్నారు. ఒక జంట గొడుగు పట్టుకుని నీరు నిలిచిన గుడిలోకి ప్రవేశించిన వీడియో ఒకటి ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.






## జో బైడెన్ తోబుట్టువులతో సహా 200మంది యుఎస్ ప్రముఖులపై
# రష్యా నిషేధం

ఎడిన్‌బర్గ్, యునైటెడ్ కింగ్‌డమ్: జో బైడెన్ తోబుట్టువులతో సహా 200 మంది యుఎస్ పౌరుల ప్రవేశాన్ని రష్యా నిషేధించింది. రష్యాచే నిషేధానికి గురైన వారి జాబితాలో జో బిడెన్ సోదరి వాలెరీ, సోదరులు జేమ్స్, ఫ్రాన్సిస్, వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరీన్ జీన్-పియర్, యుఎస్ సెనేటర్లు బెర్నీ సాండర్స్, ఎలిజబెత్ వారెన్ వంటి ప్రముఖులు ఉన్నారు. ఉక్రెయిన్‌లో క్రెమ్లిన్ దాడిపై వాషింగ్టన్ ఆంక్షలకు ప్రతిస్పందనగా అధ్యక్షుడు జో బిడెన్ తోబుట్టువులు, పలువురు సెనేటర్‌లతో సహా 200 మంది యుఎస్ పౌరులకు ప్రవేశాన్ని నిషేధించినట్లు రష్యా శుక్రవారం తెలిపింది. 200 మంది యుఎస్ పౌరుల్లో అధికారులు, చట్టసభసభ్యులు, వారి దగ్గరి బంధువులు, వివిధ కంపెనీల అధిపతులు, నిపుణులు ఉన్నారు. వీరంతా కైవ్‌లో పాలకులకు మద్దతుగా నిలచి తమపై తప్పుడు ప్రచారంలో పాలుపంచుకున్నారని రష్యా విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. యుఎస్ రచయిత, రష్యా నిపుణుడు అన్నే యాపిల్‌బామ్, పొలిటికో ఎడిటర్-ఇన్-చీఫ్ మాథ్యూ కమిన్స్కి, యుఎస్ హౌస్ స్పీకర్ నాన్సీ పెలోసి భర్త పాల్ పెలోసి కూడా బ్లాక్ లిస్ట్ లో ఉన్నారు. పాశ్చాత్య రాజధానులు వాషింగ్టన్‌తో సహా పాశ్చాత్య అనుకూల ఉక్రెయిన్‌లో రష్యా దాడి చేయడంపై తీవ్రమైన ఆంక్షలు విధించారు. దీనికి ప్రతీకారంగా రష్యా హాలీవుడ్ నటులు బెన్ స్టిల్లర్,సీన్ పెన్‌తో సహా 1,000 మంది యుఎస్ పౌరులను దేశంలోకి ప్రవేశించకుండా ఇప్పటికే నిషేధం విధించింది.



## ఇమ్రాన్ ఖాన్, ఆయన కుమారులకు
# అదనపు భద్రత

లాహోర్ : పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్, ఆయన కుటుంబానికి రక్షణగా ఉండే అదనపు కమాండోలు ఖైబర్ పఖ్తూంఖవా ప్రావిన్షియల్ పోలీసులతో భద్రత కల్పిస్తూ పాక్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇమ్రాన్ ఖాన్, కుమారులకు ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా ప్రావిన్షియల్ పోలీసుల నుండి అదనపు కమాండోల స్క్వాడ్ లతో భద్రత ఏర్పాటుచేశారు. పంజాబ్ ప్రావిన్స్ లో పాకిస్తాన్ మాజీ ప్రధాని హత్యాప్రయత్నం నుండి బయటపడిన రోజుల తర్వాత పాకిస్తాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ సంకీర్ణ ప్రభుత్వం ఉన్నప్పటికీ ఇప్పటివరకు వారి భద్రతపై సరైన చర్యలు చేపట్టలేదు. లాహోర్‌కు 150 కిలోమీటర్ల దూరంలోని వజీరాబాద్ ప్రాంతంలో గత వారం అతని కుడి కాలికి బుల్లెట్ గాయాలు తగిలి అతనిపై హత్యాయత్నం జరిగిన తర్వాత ఇమ్రాన్ ఖాన్ కుటుంబం పంజాబ్ పోలీసులను విశ్వసించడం లేదు. నవంబర్ 3న పంజాబ్ ప్రావిన్స్ లోని వజీరాబాద్ ప్రాంతంలో నిరసన ప్రదర్శనకు నాయకత్వం వహిస్తున్న 70 ఏళ్ల ఇమ్రాన్ ఖాన్పై ఇద్దరు ముష్కరులు కంటైనర్‌లో అమర్చిన ట్రక్కులో దూసుకెళ్లి బుల్లెట్లు పేల్చడంతో అతని కుడి కాలికి బుల్లెట్ గాయాలయ్యాయి.

ఆ తర్వాత తన స్వచ్ఛంద సంస్థ యాజమాన్యంలోని లాహోర్‌లోని షౌకత్ ఖనుమ్ ఆసుపత్రిలో ఇమ్రాన్ ఖాన్ బుల్లెట్ గాయాలకు శస్త్రచికిత్స చేయించుకున్నాడు.

## వేలకోట్ల ఆస్తుల వివాదంపై
# యుకె కోర్టులో హిందూజా కుటుంబం ఒప్పందం



లండన్: భవిష్యత్తులో సామరస్య పూర్వక సంబంధాన్ని కొనసాగించేందుకు హిందూజా కుటుంబం ఎదురు చూస్తోందని హిందూజాస్ ప్రతినిధి తెలిపారు. యుకె కోర్ట్ ప్రొసీడింగ్స్ లో భాగంగా హిందూజా కుటుంబం ఒప్పందాన్ని కుదుర్చుకుంది. కుటుంబ ఆస్తులపై ఇంగ్లాండ్‌లోని హైకోర్టు లో న్యాయపరమైన వివాదంలో చిక్కుకున్న హిందూజా సోదరులు శుక్రవారం లండన్‌లోని అప్పీల్ కోర్టు తీర్పు ప్రకారం రహస్య ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. 86 ఏళ్ల శ్రీచంద్ హిందూజా కుటుంబానికి పితృస్వామిగా ఉన్న కుటుంబ ఆస్తులపై సోదరులు జి పి హిందుజా, పి పి హిందుజా, ఎ పి హిందూజాలు కోర్టుకెక్కారు. జూలై 2, 2014 నాటి లేఖ యొక్క చెల్లుబాటు, దాని ప్రభావం చుట్టూ ఈ కేసు మలుపులు తిరిగింది. ఇది కుటుంబం యొక్క ఆస్తి, ప్రతిదీ అందరికీ చెందుతుంది, ఏదీ ఎవరికీ చెందదు అనే మాగ్జిమ్ థియరీకి అనుగుణంగా నవంబర్ 2019 నుండి సుదీర్ఘమైన చట్టపరమైన చర్యలను కొనసాగించింది. 30 జూన్ 2022న విదేశాలలో ఛాన్సరీ ప్రొసీడింగ్‌లు, ఇతర వ్యాజ్యాలకు సంబంధించి కుటుంబం రహస్య ఒప్పందాన్ని కుదుర్చుకుంది. 1 జూలై, 2022న ఆ ప్రొసీడింగ్‌లలో సమ్మతి ఉత్తర్వు దాఖలు చేయబడిందని కోర్టు తీర్పు చెప్పింది. దురదృష్టవశాత్తు కుటుంబ విభేదాలు వివిధ చట్టపరమైన చర్యలకు దారితీశాయని, భవిష్యత్తులో సామరస్యపూర్వక సంబంధాన్ని కొనసాగించేందుకు ఆ కుటుంబం ఎదురుచూస్తోందని హిందూజాస్ ప్రతినిధి తెలిపారు. ఎస్ పి శ్రీచంద్ పి హిందూజా ఆరోగ్యం, సంక్షేమం దృష్ట్యా హిందూజా కుటుంబ ఆస్తుల సమస్య ఇప్పటికే ఇరుపక్షాల మధ్య సామరస్యంగా పరిష్కారానికి వచ్చారు. ఈ కేసులో ప్రజా ప్రయోజన విషయాలపై నివేదించాలని కోరుతూ మీడియా హౌస్ బ్లూమ్‌బర్గ్ ను ఇంటర్వెనర్ గా చేర్చింది.

# చింతమనేని ఆధ్వర్యంలో బాదుడే బాదుడు



దెందులూరు (చైతన్యరథం) నవంబరు 11: దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలం పినకడిమి గ్రామములో చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రజా వ్యతిరేక పాలన చేపడుతున్న వైసీపీ ప్రభుత్వ విధానాలను ప్రజలకు వివరించారు. జగన్‌రెడ్డి దోపిడీ విధానాలను తెలియజేసేలా రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేశారు. నియోజకవర్గ అభివృద్ధి టీడీపీ హయాంలోనే జరిగిందని, ముఖ్యంగా అనేక గ్రామాల్లో సీసీ రోడ్లు, ప్రధాన రాహదారులు నిర్మించడం జరిగిందన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ పేరుతో అనేక పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించడమే కాకుండా సీఎమ్‌ఆర్‌ఎఫ్, ఎల్‌వోసి పథకాలతో హాస్పిటల్స్‌కు సంబంధించిన బిల్స్‌కు సహాయ నిధితో వేల కోట్ల రూపాయాలు నేరుగా పేదలకు అందించామన్నారు. అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ మూడున్నరేళ్ల పాలనలో ఒక్క చిన్న అభివృద్ధి కార్యక్రమం సైతం చేపట్టలేదని, దోచుకోవడం దాచుకోవడమే లక్ష్యంగా పాలన సాగించారని అన్నారు. రాష్ట్రాభివృద్ధి ఒక్క టీడీపీతోనే సాధ్యమన్న ఆయన వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రంలో పలువరు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బేబినాయన ఆధ్వర్యంలో అన్నక్యాంటీన్

● పేదల ఆకలి తీర్చడమే మా లక్ష్యం



బొబ్బిలి (చైతన్యరథం) నవంబరు 11: పేదలకు పట్టెడు అన్నం పెట్టడమే టీడీపీ లక్ష్యమని బొబ్బిలి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బేబినాయన పేర్కొన్నారు. శుక్రవారం బలిజపేట మండలం బలిజపేటలో నిర్వహించిన అన్నక్యాంటీన్‌ను ఆయన ప్రారంభించి పేదలకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం మాజీ శాసనసభ్యులు నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ బొబ్బిలి చిరంజీవులు, మండల పార్టీ అధ్యక్షులు పెంకి వేణు గోపాల్ నాయుడు, అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు గొట్టాపు వెంకట నాయుడు, సాధు రాంబాబు, పెంకి రామ్మోహన్, దూడి భాస్కర్‌రావు, సాలీల రామారావు, బురాడ రామ్మోహన్, గుంప సత్యనారాయణ,మజ్జి అప్పారావు, మజ్జి సత్యంనాయుడు, భాబ్జీ, ధామోధర సత్యం నాయుడు, విశ్వేశ్వరరావు, సింహాచలంనాయుడు, అరసాడ చిన్నంనాయుడు, భోగ రామకృష్ణ, పైడిరాజు శ్రీనివాస్, ప్రసాదరావు, బలిజపేట మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పీలా గోవింద్ ఆధ్వర్యంలో బాదుడే బాదుడు



కశింకోట (చైతన్యరథం) నవంబరు 11: కశింకోట మండలం, నర్సింగబిల్లీ గ్రామంలో జరిగిన బాదుడే బాదుడు కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పీలా గోవింద నత్యనారాయణ పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి వైకాపా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. ఈ సందర్భంగా పెరిగిన డీజిల్ , పెట్రోల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలపై ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. దోచుకోవడమే లక్ష్యంగా సాగుతున్న వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. రాష్ట్రాభివృద్ధి ఒక్క టీడీపీతోనే సాధ్యమన్న ఆయన వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలవురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మికుల గొంతు నొక్కుతున్న జగన్‌రెడ్డి

● మండిపడ్డ టీఎన్‌టీయూసీ నేత రఘురామరాజు



విజయవాడ (చైతన్యరథం) నవంబరు 11: విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 638 రోజులుగా దీక్షా శిబిరంలో అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు ఆందోళనలు నిర్వహించడం జరుగుతుందని, ఇటువంటి సమయంలో కార్మికులకు అండగా ఉండాల్సిన రాష్ట్ర ప్రభుత్వం దీక్షా శిబిరాన్ని తొలగించి, కార్మికులను అరెస్టు చేయడం అన్యాయమని టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజు వ్యాఖ్యానించారు. జగన్ రెడ్డి ప్రభుత్వం కార్మికుల గొంతు నొక్కుతుందని, రాష్ట్ర ప్రజల ఆస్తిగా, కార్మికులకు ఉపాధిగా, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కుగా ఉన్న ఈ పరిశ్రమను జగన్ రెడ్డి కాపాడకపోగా ప్రైవేటుపరం చేస్తూ ఉంటే కార్మికుల పోరాడుతుంటే వారి హక్కులను హరిస్తున్నాడు అని ఆయన విమర్శించారు. విశాఖ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కార్మిక సంఘాలు ఐక్య కార్యాచరణ ఏర్పడి ఆందోళన కొనసాగిస్తున్న ఈ ఈ తరుణంలో ప్రధాని రాకతో సమస్యను ఆయన దృష్టికి తీసుకు వెళ్లడానికి ప్రయత్నం చేయాలి తప్ప కార్మికులను అరెస్టు చేసి, ప్రైవేటీకరణ చేసుకోవడానికి అవకాశం కల్పించడం జగన్‌రెడ్డి ప్రభుత్వం చేస్తుందని ఆయన తెలిపారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ, టీఎన్‌టీయూసీ అనేక రకాల ఆందోళన కార్యక్రమంలో నిర్వహించామని కార్మికులను కలుపుకొని, కార్మిక కుటుంబాలకు అండగా నిలబడి పోరాడుతున్నామని, కచ్చితంగా కార్మిక ద్రోహి ఈ వైసీపీ ప్రభుత్వానికి జగన్‌రెడ్డికి బుద్ధి చెబుతామని రఘురామరాజు హెచ్చరించారు.

# నా జాతి ధన్యమైంది: వర్ల రామయ్య




అవనిగడ్డ (చైతన్యరథం) నవంబరు 11: ప్రముఖ డప్పు కళాకారులు కుంపటి సూర్యభగవంతరావు విగ్రహావిష్కరణతో నా జాతి ధన్యమైందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య అన్నారు. శుక్రవారం ఘంటసాల మండలం చిట్టూర్పులో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... సూర్యభగవంతరావు విగ్రహం ఆవిష్కరణ నా హృదయంలో చిత్రీకరించుకున్నట్టు తెలిపారు. మనందరం ఒక్క తాటి మీద నడవాలని వర్ల రామయ్య అన్నారు. ఈ సందర్భంగా విగ్రహ దాత మండలి బుద్ధప్రసాద్‌కు వర్ల రామయ్య ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి



అనకాపల్లి (చైతన్యరథం) నవంబరు 11: స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చర్యలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు డిమాండ్ చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ విశాఖపట్నం పర్యటనకు వస్తున్న సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ 3 లక్షల కోట్లు ఆస్తులున్న స్టీల్ ప్లాంట్ ను 30 వేల కోట్లు రూపాయలకు ఆదానికో, అంబానీకో లేదంటే పోక్స్కో కంపెనీకో అమ్మివేయాలని కేంద్రం కుట్ర చేస్తుందన్నారు. 32 మంది త్యాగ ఫలితంగా పదహారువేల మంది భూములు కోల్పోయారని విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అను నినాదంతో సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ను ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటీకరణకు అంగీకరించబోమని ప్రభుత్వ రంగ సంస్థలో ఉన్న విశాఖ ఉక్కు కర్మాగారానికి గనులు కేటాయించాలని కొరియా కంపెనీ పోక్స్కో కంపెనీకి కేంద్ర ప్రభుత్వం గనులు కేటాయించిందని అటువంటిది ప్రభుత్వం రంగ సంస్థకు గనులు కేటాయించకపోవడం దుర్మార్గమైన చర్యని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వైజాగ్ ప్రజల మనోభావాలను మోడీ పరిగణలోకి తీసుకోవాలని, స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించి నూరు శాతం సామర్థ్యంతో నడిచేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నాగ జగదీష్ డిమాండ్ చేశారు.

# వేమన విగ్రహాన్ని యథాస్థానంలో ఏర్పాటు చేయాలి

● కడపలో టీడీపీ శ్రేణుల ధర్నా



కడప (చైతన్యరథం) నవంబరు 11: యోగివేమన విగ్రహాన్ని తొలగించి వైఎస్ఆర్ విగ్రహం ఏర్పాటు చేయడం దారుణమని, వేమన విగ్రహాన్ని యథాస్థానంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ జమ్మలమడుగులో టీడీపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేశారు. జగన్‌రెడ్డికి అభివృద్ధి చేయడం చేతగాక ఉన్న విగ్రహాలు తొలగించి, తన తండ్రి విగ్రహాలు పెట్టి సంతోష పడుతున్నారని అన్నారు. యోగివేమన లాంటి మహానుభావుల్ని సైతం జగన్‌రెడ్డి అవమానపరుస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శివనాథరెడ్డి, పార్లమెంట్ అధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పేర్ల పార్థసారథిరెడ్డి, కమలాపురం ఇన్‌ఛార్జ్ పుత్తా నరసింహారెడ్డి, జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ భూపేష్‌రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు గోవర్ధన్‌రెడ్డి, హరి ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరి, సీనియర్ నేత లక్ష్మిరెడ్డి, అధికార ప్రతినిధులు మనోహర్ అక్బర్, అమూరి బాలదాసు, పార్లమెంట్ మీడియా కో ఆర్డినేటర్ జనార్దన్, బెస్త అధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ రాం ప్రసాద్, రాష్ట్ర లీగల్ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి గుర్రప్ప, వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి రవి శంకర్‌రెడ్డి, రాష్ట్ర ఎస్సీసెల్ కార్యనిర్వాహక కార్యదర్శి రాజశేఖర్, జిల్లా కార్యదర్శి సురేష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గన్నేపాటి మల్లేశ్, తెలుగుయువత జిల్లా అధ్యక్షుడు యల్లారెడ్డి, ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు రవి కుమార్, క్రిష్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు ప్రభుకుమార్, కడప నగర అధ్యక్షుడు శివకొండారెడ్డి ఇతర టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అన్ని విధాలుగా దోచుకుంటున్న వైసీపీ ప్రభుత్వం

● పామర్రు టౌన్‌లో పర్యటించిన వర్ల కుమార్ రాజా



పామర్రు (చైతన్యరథం) నవంబరు 11: జగన్‌రెడ్డి ప్రభుత్వం మూడున్నర సంవత్సరాల్లో రాష్ట్రాన్ని అన్ని విధాలుగా దోచుకుని, ప్రజల్ని మోసం చేస్తోందని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ వర్ల కుమార్ రాజా వ్యాఖ్యానించారు. శుక్రవారం పామర్రు టౌన్ 1వ వార్డ్‌లో పర్యటించిన ఆయన స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రాభివృద్ధి ఒక్క టీడీపీతోనే సాధ్యమన్న ఆయన వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఈడే నాని, పామర్రు టౌన్ అధ్యక్షులు పరసా సుబ్రహ్మణ్యం, పామర్రు కార్యదర్శి మంతెన రామాంజనేయులు, సుధాకర్, దారం రామాంజనేయులు, రావూరి భోగేశ్వరరావు, పామర్తి విజయ శేఖర్, చాట్ల రామారావు, చాట్ల రమేష్, చింతేశ్వరరావు, స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఒంగోలులో ఘనంగా అబుల్ కలాం ఆజాద్ జయంతి

ఒంగోలు (చైతన్యరథం) నవంబరు 11: భారతదేశ స్వాతంత్ర పోరాట యోధుడు, స్వతంత్ర భారత తొలి విద్యాశాఖ మంత్రి,లౌకిక వాది, మేధావి భారతరత్న జనాబ్ అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఒంగోలులోని ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో టీడీపీ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా టీడీపీ మైనార్టీ విభాగం అధ్యక్షుడు రసూల్ మహమ్మద్ ప్రసంగిస్తూ.. భారత స్వాతంత్ర్య పోరాటంలో అద్వితీయమైన పోరాటం చేసిన నాయకులలో అబుల్ కలాం ఆజాద్ ఒకరని, తొలి భారతీయ విద్యా మంత్రిగా విద్యా వ్యవస్థలో సంస్కరణలు ప్రవేశపెట్టిన ఘనత ఆయనేదనని పేర్కొన్నారు. ఆయన మార్గదర్శనం చేసిన లౌకికవాదాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్న ఆయన ఆజాద్



చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మొగల్ కాలేషా బేగ్, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్ కాలేషా వలి, దర్శి నాయకుడు షేక్ అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడలో టీడీపీ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో ఆందోళన





విజయవాడ (చైతన్యరథం) నవంబరు 11: రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ దినోత్సవాన్ని నిర్వహించడాన్ని వ్యతిరేకిస్తూ టీడీపీ మైనార్టీలు ఆందోళనకు దిగారు. టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మౌలానా ముస్తాక్ అహ్మద్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. హజ్ కమిటీ రాష్ట్ర కార్యాలయం వద్ద మహాత్మా గాంధీ రోడ్డులో మైనార్టీలు బైఠాయించి ధర్నాకు దిగారు. కాగా... నిరసన తెలుపుతున్న మైనార్టీలను పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేశారు. పోలీసులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా టీడీపీ మైనార్టీలు నినాదాలు చేశారు. మైనార్టీల నిధులను, హక్కులను ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందని ఆరోపించారు. మైనార్టీల సంక్షేమ పథకాలను జగన్ నిర్వీర్యం చేశారని టీడీపీ మైనార్టీలు మండిపడ్డారు.

# పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలి



మడకశిర (చైతన్యరథం) నవంబరు 11: రాబోయే రోజుల్లో పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శ్రేణులకు టీడీపీ నేతలు పిలుపునిచ్చారు. శుక్రవారం మడకశిర నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న టిడిపి మండల కమిటీలు, క్లస్టర్ కమిటీల నియామకాలను వారు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన ప్రతి ఒక్కరూ వచ్చే ఎన్నికల్లో పార్టీ అధికారంలో రావడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. జగన్‌రెడ్డి వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజల్లో ఎండగట్టేలా శ్రేణులు కార్యక్రమాలు చేపట్టాలని, ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మడకశిర నియోజకవర్గ కో-ఆర్డినేషన్ కమిటీ సభ్యులు గుండుమల తిప్పేస్వామి, జోన్ -5 ఇన్‌చార్జ్ అమర్నాథ్‌రెడ్డి, హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు బీటీ.నాయుడు, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, హిందూపురం పార్లమెంట్ అధ్యక్షులు బి.కె పార్థసారథి, మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పూల నాగరాజు, నియోజకవర్గ పరిశీలకులు దేవర నారాయణరెడ్డి, నరసింహాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రవీణ్‌రెడ్డికి బెయిల్ మంజూరు

అమరావతి (చైతన్యరథం) నవంబరు 11: ప్రొద్దుటూరు టీడీపీ ఇన్‌ఛార్జ్ ప్రవీణ్‌రెడ్డికి షరతులతో బెయిల్ మంజూరు అయ్యింది. ప్రవీణ్‌రెడ్డితో పాటు మరో ఆరుగురికి హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. రెండు వారాలు ప్రొద్దుటూరులో బహిరంగ ప్రకటనలు చేయకూడదని షరతు విధించింది. నెల నుంచి ప్రవీణ్‌రెడ్డి, ఆరుగురు టీడీపీ కార్యకర్తలు కడప జైలులో ఉన్నారు. గతనెల 13న వైసీపీ - టీడీపీ వర్గాల రాళ్లదాడిలో ప్రవీణ్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.

# అబుల్ కలాం సేవలు చిరస్మరణీయం

● నివాళులర్పించిన నరసరావుపేట టీడీపీ నేతలు



నరసరావుపేట (చైతన్యరథం) నవంబరు 11: దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను నరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రిగా పని చేసిన కాలంలో అబుల్ కలాం ఆజాద్ యూజీసీ, ఐఐటీ, ఐఏఎస్ తదితర విద్యాసంస్థల ఏర్పాటులో ప్రధాన పాత్ర పోషించారని కొనియాడారు.అబుల్ కలాం ఆజాద్ చేసిన విద్యా సంస్కరణలు నేటికీ శిరోధార్యంగా నిలుస్తున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్దన్ బాబు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్ట కిరణ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పులిమిరామిరెడ్డి, మైనార్టీ రాష్ట్ర నాయకులు మన్నన్ షరీఫ్, మీరవాలి, నియోజకవర్గ మైనార్టీ నాయకులు మాబు, మొహమ్మద్ రఫీ, ఉమ్మర్, సయ్యద్ బాషా, బాషా,జాగర్లమూడి హనుమంతరావు, కళ్యాణం రాంబాబు, పుచ్చకాయల బసవేశ్వరరావు, కొర్నేపాటి సంజీవ్‌రావు, అనిల్, మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేకహోదాపై కేంద్రాన్ని ఎందుకు నిలదీయడం లేదు?: రామ్మోహన్‌నాయుడు




విశాఖ (చైతన్యరథం) నవంబర్ 11: ఎన్నికలకు ముందు ప్రత్యేక హోదాతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని చెప్పిన జగన్మోహన్‌రెడ్డి.. ఇప్పుడు కేంద్రంతో కనీసం కూడా చర్చించడం లేదని టీడీపీ ఎంపీ రామ్మోహన్‌నాయుడు ఆక్షేపించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన ఈ మూడేళ్లలో ఎలాంటి అభివృద్ధి చేపట్టని ప్రభుత్వం.. రాజధానిపై కట్టుకథలు చెబుతుందని ధ్వజమెత్తారు. విశాఖ రాజధాని పేరుతో వైసీపీ నాయకులు ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతున్నారని రామ్మోహన్‌నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలను వైసీపీ నాయకులు పక్కన పెట్టి.. రాజధాని అంశంపై కట్టుకథలు చెబుతున్నారన్నారు. టీడీపీ ప్రభుత్వం హయాంలో చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేశామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం గడిచిన ఈ మూడేళ్లలో ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదని వ్యాఖ్యానించారు. ప్రత్యేక హోదా తెస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఎన్నికల ముందు చెప్పిన జగన్మోహన్ రెడ్డి.. ఇప్పుడు కేంద్రంతో కనీసం చర్చ కూడా చేయడం లేదని మండిపడ్డారు. జగన్‌రెడ్డి అరాచక పాలనకు ప్రజలకు విసిగిపోయారని రాబోయే ఎన్నికల్లో జగన్‌రెడ్డికి తగిన బుద్ధి చెబుతారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# అయ్యన్నను పరామర్శించిన జవహర్, టీడీపీ నేతలు



విశాఖ (చైతన్యరథం) నవంబరు 11: సీఐడీ పోలీసులు అక్రమ కేసులు అరెస్టయిన మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడికి మాజీ మంత్రి కొత్తపల్లి శామ్యూల్ జవహర్ నాయకత్వంలో చాగల్లు మండలం నాయకులు కరుటూరి సతీష్, కోడూరి ప్రసాద్, మద్దిపాటి రాఘవులు, రాజబాబు, జేజి, కొండేపాటి వెంకటేశ్వరరావు, పిల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పరామర్శించారు.

# స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ విశాఖలో టీడీపీ నేతల మెరుపు నిరసన

● సేవ్ స్టీల్ ప్లాంట్ ప్లకార్డులు ప్రదర్శించి నినాదాలు



విశాఖపట్నం (చైతన్యరథం) నవంబరు 11: స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ టీడీపీ కార్యాలయంలో విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్, విశాఖ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రెహమతుల్లా, విశాఖ పార్లమెంటరీ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌస్, రాష్ట్ర మైనార్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ రెహమాన్, రాష్ట్ర మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అబ్దుల్ అనీఫ్, రాష్ట్ర మైనార్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రెటరీ జఫరూల్లా, రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి బాబ్జి, విశాఖ పార్లమెంటరీ మహిళా కమిటీ వైస్ ప్రెసిడెంట్ నూర్జహాన్ బేగం, విశాఖ సౌత్ అధ్యక్షులు మహమ్మద్ ఇలియాస్, విశాఖ పార్లమెంటరీ వైస్ ప్రెసిడెంట్ గఫూర్, మైనారిటీసెల్ మీడియా కోఆర్డినేటర్ యాసీన్, విశాఖ వెస్ట్ మైనార్టీ నాయకులు అహ్మద్ అలీషా తదితరులు మెరుపు నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ... జగన్ సర్కార్ సహాయంతోనే స్టీల్ ప్రైవేటీకరణ అవుతోందని, ప్రైవేటీకరణను వైసిపి నిజంగా వ్యతిరేకిస్తే...ప్రధాని దగ్గరకు అఖిలపక్షాన్ని తీసుకు వెళ్ళాలి.. ప్రైవేటీకరణను ఆపాలన్నారు. స్టీల్ ప్రైవేటీకరణ అంశంపై బీజేపీ నేతలను అడగండి అంటూ..ఎంపీ విజయ సాయిరెడ్డి వ్యాఖ్యలు భాద్యతరాహిత్యం. ప్రధాని సభలో మూడు రాజధానులపై వైసిపి స్పష్టత ఇవ్వాలి. మోడీ సమక్షంలో సీఎం జగన్ మూడు రాజధానులు ప్రకటించాలి. మూడు రాజధానుల గర్జనలు ప్రధాని ముందు చేసి. ..వైసీపీ నేతలు చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు.

# విజయసాయిరెడ్డి కాదు... సారాయి రెడ్డి

● మండిపడ్డ విశాఖ టీడీపీ నేతలు




విశాఖ (చైతన్యరథం) నవంబరు 11: జగన్, విజయసాయిరెడ్డి తమ ఇంటి పేర్లు మార్చుకొని కుంభకోణాలరెడ్డి అని పెట్టుకోవాలని మాజీ మంత్రి బండారు సత్యనారాయణ వ్యాఖ్యానించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... విజయసాయిరెడ్డి కాదు... సారాయి రెడ్డి అని అన్నారు. లిక్కర్ కుంభకోణంలో ఎంపీ విజయసాయిరెడ్డి అల్లుడు, సోదరుడి పాత్ర ఉందని తెలిపారు. సజ్జల తాడేపల్లి గుమస్తా అని విమర్శించారు. ఇంత జరుగుతున్నా సజ్జల, విజయసాయిరెడ్డి బుకాయిస్తున్నారన్నారు. మోదీపై వ్యక్తిగత విభేదాలు లేవని... మోదీ పర్యటనను స్వాగతిస్తున్నామని తెలిపారు. వైసీపీ నేతల కుంభకోణాలపై ప్రధాని దృష్టి పెట్టాలని కోరారు. మోదీ సభకు మూడు రాజధానులకు మద్దతుగా ప్లకార్డులను ప్రదర్శించేలా వైసీపీ నేతలు ప్లాన్ చేస్తున్నారన్నారని బండారు సత్యనారాయణ వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ... లిక్కర్ స్కామ్‌లో వైసీపీ నేతల ప్రమేయం ఉందని టీడీపీ మొదటి నుంచి చెబుతూనే ఉందని అయినా ఈ విషయాన్ని ఎవరూ పట్టించుకోలేదన్నారు. నేను ప్రజలతో ఎన్నిక అయిన ఎమ్మెల్యేని, విజయసాయిరెడ్డిలా దొడ్డిదారిన అధికారంలోకి రాలేదు, మా ఆస్తులపై విజయ సాయి రెడ్డి చేసిన ఆరోపణలు ఖండిస్తున్నామని లిక్కర్, ఇసుకలో వైసీపీ నేతలు కోట్లు కోట్లు దోచేస్తున్నారని అన్నారు. లిక్కర్ కుంభకోణంలో పట్టుబడినా విజయసాయిరెడ్డి సిగ్గులేకుండా సమర్థించుకోవడం సిగ్గుచేటు కాదా? అని ప్రశ్నించారు. పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ... మూడు రాజధానులపై ప్రధానితో వైసీపీ నేతలు ప్రకటన చేయించాలని, మోదీని పవన్ కలిస్తే.. టీడీపీకి ఏమి సంబంధమని ప్రశ్నించారు. ప్రధానిని పవన్ కల్యాణ్ కలిస్తే.. వైసీపీకి ఉలుకు ఎందుకు? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి, జనసేన పొత్తు పెట్టుకున్న విషయం వైసీపీకి తెలియదా? అని ప్రశ్నించారు. ఏపీలో లిక్కర్ స్కామ్ జరుగుతోంది... తక్షణమే డిజిటల్ పేమెంట్స్ పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

# అన్న క్యాంటీన్లను అడ్డుకునేందుకు వైకాపా కుట్రలు



విజయవాడ తూర్పు (చైతన్యరథం) నవంబరు 11: తెలుగుదేశం పార్టీ పేదల ఆకలి తీర్చాలనే సదుద్దేశ్యంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లను వైకాపా ప్రభుత్వం అనేక చోట్ల అడ్డుకుందని, నేడు తూర్పు నియోజకవర్గంలో కూడా అన్న క్యాంటీన్ ద్వారా చేసే అన్నదానాన్ని అడ్డుకునేందుకు వైకాపా కుట్రలు చేయడం సిగ్గుచేటని శాసనసభ్యులు గద్దె రామమోహన్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 18వ డివిజన్ రాణిగారితోట సిమెంట్ గోడౌన్ ఏరియాలో గద్దె రామమోహన్ బాదుడే బాదుడు. కార్యక్రమం నిర్వహించారు. స్వయం ఉపాధి నిమిత్తం పేద ముస్లీం మహిళ షేక్. ఫాతిమాకు రూ. 25 విలువ చేసే టిఫిన్ బండిని గద్దె రామమోహన్ సొంత నిధులతో అందజేశారు. అనంతరం కేశినేని శివనాథ్ మొబైల్ అన్న క్యాంటీన్ ద్వారా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని గద్దె రామమోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు గద్దె రామమోహన్ తూర్పు నియోజకవర్గంలో నిరంతరం అన్నదానం జరుగుతుందని, ఈ అన్నదానంలో పేదలు భోజనం చేసి తమను దీవిస్తుంటే వైకాపా వారికి కన్నుకుట్టిందని దాంతో పోలీసులను, వాలెంటీర్లను పంపించి ట్రాఫిక్ పేరుతో అడ్డుకునేందుకు ప్రయత్నం చేశారన్నారు. తాము అన్నం పెడుతున్న ప్రాంతం ఎవరికీ అడ్డులేదని, ఎటువంటి ట్రాఫిక్కు అంతరాయం కలగదని, ఇది

● గద్దెరామ్మోహన్‌రావు

పేదలకు అన్నం పెట్టే కార్యక్రమాన్ని అన్నదానాన్ని అడ్డుకోవడానికి ప్రయత్నించే అరాచకమైన విధానాలతో వైకాపా నాయకులు ముందుకు వెళ్ళడం బాధాకరమన్నారు. విజయసాయి రెడ్డి అల్లుడు ఢిల్లీ మద్యం కుంభకోణంలో ఉన్నాడని, దీనిపై తెలుగుదేశం పార్టీ 2 నెలల నుంచి చెప్పటం జరిగిందన్నారు. మద్యపాన నిషేధమే తమ ధ్యేయమని, మద్యపాన నిషేదం చేయకపోతే 2024లో తాము మళ్ళీ ఓట్లు అడగనని చెప్పిన జగన్ తన మద్య సామ్రాజ్యాన్ని భారతదేశం మొత్తానికి వ్యాప్తి చెందించి దేశం మొత్తం కల్తీం మద్యం అమ్ముతున్నారన్నారు. ఏ.పిలో 25 సంవత్సరాల వరకు కూడా మద్యం మీద వచ్చే ఆదాయాన్ని చూపించి అప్పులు తెచ్చుకున్నారన్నారు. ఒక్క ఏ.పిలో ఇంత ఆదాయం వస్తుంటే దేశం మొత్తంలో ఎంత వస్తుందో ప్రజలకు చెప్పాలన్నారు. విజయసాయి రెడ్డి అల్లుడు మద్యం కుంభకోణంలో జైలుకు ఎందుకు వెళ్ళారో చెప్పాలని, మద్యం స్కాంలో ఎంతో మంది వైకాపా పెద్దల పాత్ర ఉందని, ఇవ్వన్నీ రానున్న రోజుల్లో తెలుస్తాయన్నారు. వివేక హత్యకేసులో జగన్ అధికారంలోకి వచ్చి 3 స?రాలు దాటినప్పటికీ ఒక కొలిక్కికూడా తీసురాలేదని, ముద్దాయిలను, సి.బి.ఐ అధికారులను సైతం జగన్ బెదిరింపులకు పాల్పడుతున్నారు. ప్రజలకు సేవచేయమని జగన్కు ప్రజలు అవకాశం ఇస్తే, జగన్ మాత్రం మద్యం వ్యాపారం, ఇసుక వ్యాపారం, గంజాయి వ్యాపారం చేసుకునేందుకు మాత్రమే అన్నట్లు పరిపాలన చేస్తున్నారనాన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చెన్నుపాటి గాంధీ, మైలమూరి పీరుబాబు, కొక్కెర తిరుపతయ్య, పోలిపల్లి ముని, పగడాల వెంకటేశ్వరరెడ్డి, బలగాని శ్రీను, గద్దె రమేష్, గోళ్ళ శాంతిబాబు, రాయి రంగమ్మ, అంబడిపూడి దుర్గమ్మ, మోటేపల్లి చిన్నా, కొడాలి సాయిబాబు, పెద్ది అన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# అడ్డంగా దొరికిపోయినా ఇంకా బుకాయింపు ఎందుకు ఏ2 రెడ్డి : తంగిరాల సౌమ్య



నందిగామ టౌన్ (చైతన్యరథం) నవంబరు 11: నందిగామ పట్టణం మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ఢిల్లీ మద్యం కుంభకోణంలో ఏ2 విజయసాయిరెడ్డి అల్లుడు ఉన్నడానే విషయాన్ని బహిర్గతమైందని, ఈ విషయంపై విజయసాయిరెడ్డి ఏం సమాధానం చెబుతారని ఆమె వ్యాక్యానించారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన డిల్లీ మద్యం కుంభకోణం, తెలుగు రాష్ట్రాల్లోనూ ప్రకంపనలు సృష్టించిందని, ఈ కేసులో అరబిందో గ్రూప్ డైరెక్టర్ శరత్‌చంద్రారెడ్డిని ఈడీ అరెస్ట్ చేసిందన్నారు. వైకాపా ఎంపీ విజయసాయిరెడ్డి అల్లుడి సోదరుడు. ఢిల్లీ మద్యం కుంభకోణంలో శరత్‌చంద్రారెడ్డే కీలక సూత్రధారిని.. మొత్తం మార్కెట్‌లో 30శాతానికిపైగా దక్కించుకోవడంతోపాటు, దక్షిణాది రాష్ట్రాల నుంచి టెండర్లు చేజిక్కించుకున్న వారితో సౌత్ గ్రూప్ ఏర్పాటు చేయడం అందరికి తెలిసిన విషయమేనన్నారు. బినామీ కంపెనీల ద్వారా నిబంధనలకు విరుద్ధంగా 9 రిటైల్ జోన్స్ దక్కించుకున్నారని, అందుకోసం భారీగా ముడుపులు చెల్లించడం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. ఈ కుంభకోణంతో విజయసాయిరెడ్డి అల్లుడికి కూడా సంబంధాలు ఉన్నాయి. చిత్తశుద్ధి లేని వైకాపా నేతల పాపాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. రాష్ట్ర ప్రజానీకానికి ఇప్పటికే పూర్తిగా వైసీపీ వ్యవహార శైలి తెలిసిపోయింది త్వరలోనే వైసీపీ పార్టీని భూస్థాపితం చేయడం ఖాయమని ఆమె వ్యాఖ్యానించారు.

# జగ్గయ్యపేటలో బాదుడే బాదుడు



జగ్గయ్యపేట (చైతన్యరథం) నవంబరు 11: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు శుక్రవారం పెనుగంచిప్రోలు మండలం, పెనుగంచిప్రోలు గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య ఆధ్వర్యంలో శ్రీరాం రాజగోపాల్ తాతయ్య బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజలపై వేసిన పన్నుల భారాన్ని, కార్పొరేషన్లను నిర్వీర్యం చేసిన విధానాన్ని వివరిస్తూ రూపొందించిన కరపత్రాలను ఇంటింటికీ తిరిగి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చింతల సీతారామయ్య మరియు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టమోటా రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

● పత్తికొండలో టీడీపీ శ్రేణుల ఆందోళన



పత్తికొండ (చైతన్యరథం) నవంబరు 11: పత్తికొండ పట్టణం నందు స్థానిక మార్కెట్ యార్డ్‌లో టమోటా రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కేఈ శ్యామ్‌కుమార్ ఆదేశాల మేరకు టీడీపీ శ్రేణులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులూ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని రైతులను ఆదుకుంటామని చెప్పి రైతులకోసం ధరల స్థిరీకరణ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి రూ.3000కోట్లు నిధిని ఏర్పాటు చేస్తామని ఇవ్వడం నిజం కాదా? అని ప్రశ్నించారు. రైతులకు మద్దతు ధర కల్పిస్తాం అని మోసపూరిత మాటలు చెప్పి నట్టేట ముంచడం జరిగింది. పత్తికొండ నియోజకవర్గంలో దాదాపు నెల రోజులు కావొస్తున్నా పత్తికొండ మార్కెట్ యార్డ్ నందు టమోటా రైతులని యాభై కేజీల టమోటాలను సలభై రూపాయలకి కొనుగోలు చెసి రైతులను మోసం చేయడం జరిగింది. స్థానిక వైయస్సార్ నాయకులూ వ్యాపారస్తులు మార్కెట్ అధికారులు కమీషన్లకు కుమ్మక్కై రైతులను దోచుకుంటున్నారని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘాలు రైతుసంఘం, బీసీ సంఘం, తెలుగు యువత, ఎస్టీ సెల్, ఎస్సీ సెల్, మహిళా సంఘం, టీఎన్‌టీయూసీ, టీఎన్‌ఎస్‌ఎఫ్ తదితర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## విజయవాడ పశ్చిమ టీడీపీ మైనార్టీ విభాగం నూతన కార్యవర్గం ఏర్పాటు



**విజయవాడ (చైతన్యరథం) నవంబరు 11:** విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాస్ ఆదేశాల మేరకు విజయవాడ పశ్చిమ టీడీపీ మైనార్టీ విభాగం నూతన కార్యవర్గాన్ని గురువారం ప్రకటించారు. నియోజకవర్గ అధ్యక్షుడుగా ఖుద్దూస్ నగర్‌కు చెందిన షేక్ హబీబ్, ప్రధాన కార్యదర్శిగా పంజా సెంటరు చెందిన సయ్యద్ ఇమ్రాన్లతో పాటు మొత్తం 25 మందితో కార్యవర్గాన్ని నియమించారు. ఎన్టీఆర్ జిల్లా టీడీపీ కార్యాలయ కార్యదర్శి సారిపల్లి వెంకట రాధాకృష్ణ, రాష్ట్ర పార్టీ కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర మైనారిటీ నాయకులు ఎం.ఎస్ బేగ్, షేక్ అమానుల్లా, ఎన్టీఆర్ జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు లింగమనేని శివరామ ప్రసాద్, అతిథులుగా షేక్ కరీముల్లా, షేక్ గాలిబ్ సాహెబ్ మరియు టీం టిడిపి పశ్చిమ నాయకులు పాల్గొని కార్యవర్గాన్ని అభినందించారు.

## ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న యనమల కృష్ణుడు



**తుని (చైతన్యరథం) నవంబరు 11:** మీ ఇంటికి – మీ కృష్ణుడు ఇంటింటికి ప్రచార కార్యక్రమం మరియు బాదుడే – బాదుడు కార్యక్రమంలో భాగంగా తుని మండలం,రేఖవానిపాలెం గ్రామంలో గ్రామ టీడీపీ కమిటీ ఆధ్వర్యంలో దళిత పేట మరియు ఓసీ కాలనీలో తుని టీడీపీ ఇన్‌ఛార్జ్ యనమల కృష్ణుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటికి తిరుగుతూ దళిత ఓట్లతో అధికారంలోకి వచ్చిన వైయస్సార్ పార్టీ ఈ మూడున్నర సంవత్సరాలలో ఎక్కువ అన్యాయం జరిగింది దళితులకేనన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 27 దళిత పథకాలు రద్దు చేయడంతో పాటు, ఎస్సీ కార్పొరేషన్ నిధులు దారి మళ్ళించి, ప్రశ్నిస్తే దాడులు చేస్తూన్నారని అన్నారు. దళితులకు ఇచ్చిన పట్టా భూములు ఇళ్ల పట్టా పేరు చెప్పి వారి భూములను లాక్కున్నారు. దళిత సోదరులకు రిజర్వేషన్ పేరు చెప్పి ఉద్యోగాలు లేకుండా చేశాడు. చాలామంది దళిత సోదరులు చదువుకొని ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా మిగిలిపోయే పరిస్థితి వచ్చింది. మళ్ళీ తెలుగుదేశం పార్టీ వస్తే ఈ దళిత పథకాలు అన్ని యధావిధిగా కొనసాగిస్తామని గ్రామంలో ప్రతి ఇంటికి తిరిగి మహిళలకు,ప్రజలకు వివరించారు.

## నూజివీడులో ముద్దరబోయిన ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం



**నూజివీడు (చైతన్యరథం) నవంబరు 11:** మన–ఇంటికి మన–ముద్దరబోయిన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నూజివీడు పట్టణం 1వ వార్డులో నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు పర్యటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అరాచాకాన్ని ఎండగడుతూ రూపొందించిన కరపత్రాలను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. జగన్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక పరిపాలనను ప్రజలకు తెలియజేసి వారిని చైతన్య పరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లి నాగరాజు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తలపంటి రాజశేఖర్, పట్టణ తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జ్ మండా శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ కందుపల్లి చేన్నారావు, మాజీ టౌన్ పార్టీ అధ్యక్షులు గోపిశెట్టి చంద్రశేఖర్ వీరకుమార్, వార్డ్ ప్రెసిడెంట్ గుంటుపల్లి మోహన్‌రావు, రాష్ట్ర డ్వాక్రా అంగన్వాడీ సాధికార కమిటీ సెక్రటరీ సయ్యద్ నజీమా, దంగుడు బియ్యం గోపీ, రెడ్డి శ్రీనివాసరావు, మరడా దుర్గారావు, రామనోల్ల సురేష్, గంట శ్రీకృష్ణ, మున్నా, చామంతి వెంకటేశ్వరరావు, గంట శివ, సిద్దయ్య, కేరాపు శ్రీనివాసరావు, కౌన్సిలర్ దాసరి స్వామి, యార్లగడ్డ ప్రసాద్, మాజీ కౌన్సిలర్ పాదం సత్యనారాయణ, వేమూరి కృష్ణ, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎస్సీసెల్ అధ్యక్షులు అరికోటి సంగీతరావు, షేక్ వజీర్, రాయి రంగారావు, వేమారెడ్డి రామరాజు, గోళ్ళ చింతలు, కండోజి, కాటూరి దుర్గాప్రసాద్, షేక్ మునాఫ్, సి.రెడ్డి సత్యనారాయణ, షేక్ జిలాని, తురకా మాణిక్యాలరావు, తుమ్మలపల్లి అశోక్, పందెటి వెంకటేశ్వరరావు, తల్లిబోయిన కృష్ణ, తల్లిబోయిన వెంకటేష్, కల్వకొల్లు కృష్ణ, నల్లిబోయిన కోటేశ్వరరావు, కొణతం మారయ్య బాబు, మసిముక్కు గంగరాజు, రవి బాబు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైనార్టీ దినోత్సవాన్ని... మైనార్టీల దగా దినోత్సవంగా మార్చేశారు

● నెల్లూరులో టీడీపీ నేతల మండిపాటు



**నెల్లూరు (చైతన్యరథం) నవంబరు 11:** రాష్ట్రంలో మైనార్టీ దినోత్సవాన్ని జగన్‌రెడ్డి ప్రభుత్వం మైనార్టీల దగా దినోత్సవంగా మార్చేశారని జిల్లా మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాఫర్ షరీఫ్ పేర్కొన్నారు. శుక్రవారం నెల్లూరులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మైనార్టీ దినోత్సవంను అంగరంగ వైభవంగా జరుపుకునే వాళ్లమని, కానీ వైసీపీ పాలనలో నామమాత్రపు కార్యక్రమంతో ప్రభుత్వం సరిపెట్టడం దుర్మార్గమన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమంలో సగం కూడా ప్రస్తుత ప్రభుత్వం ఇవ్వడం లేదని, నిత్యం అబద్ధపు ప్రచారాలు చేస్తూ ముస్లిం, మైనార్టీలను మోసం చేస్తున్నారని అన్నారు. పార్లమెంట్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మైనద్దీన్ మాట్లాడుతూ... గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ముస్లిం మైనార్టీలకు దుల్హన్ పథకం గానీ, మైనార్టీ లోన్లు గానీ ఇమామ్, మోజల్లు జీతాలు గానీ మసీదు మరమ్మతులు గానీ ప్రస్తుత ప్రభుత్వం ఇవ్వడం లేదని, ముస్లిం మైనార్టీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ తెచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీదేనన్నారు. ఇకనైనా వైసిపి ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు మేయర్లు కార్పొరేటర్లు అందరు కలిసి ముస్లిం మైనార్టీల హక్కుల కోసం ముఖ్యమంత్రితో పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. నగర మైనార్టీ సెల్ అధ్యక్షుడు సాబీర్ ఖాన్ మాట్లాడుతూ... రాష్ట్రంలో రాజ్యాంగం కల్పించిన మాట్లాడే స్వేచ్ఛను కోల్పోయే ప్రమాదం వైసీపీ ప్రభుత్వంలో ఏర్పడిందని, నిత్యం మైనార్టీలపై జరుగుతున్న దారుణాలకు మైనార్టీ సమస్యలపై పోరాడే మాపై అనేక అక్రమ కేసులు బనాయించడం దారుణమన్నారు. రానున్న రోజుల్లో వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిఫ్ పాషా, నౌషాద్ హఫీజ్, అస్లాం సత్తార్, కరిముల్ల ఇక్బాల్, హస్నన్ ఖాన్, రబ్బానీ, మొఘల్, అస్లాం మజీద్ తదితరులు పాల్గొన్నారు.

## తెనాలిలో ఆలపాటి రాజా ఆధ్వర్యంలో బాదుడే బాదుడు



**తెనాలి (చైతన్యరథం) నవంబరు11:** తెనాలి 23వ వార్డు చంద్రబాబునాయుడు కాలనీ రాజీవ్ గృహకల్పలో నిర్వహించిన జన జాగృతి యాత్ర మరియు బాదుడే బాదుడు కార్యక్రమంలో మాజీ మంత్రి, సీనియర్ నేత ఆలపాటి రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం,స్థానిక శాసనసభ్యుడు చేస్తున్న అన్యాయాలను, ప్రజలకు అందాల్సిన పథకాలను, జరుగుతున్న మోసాన్ని అవకతవకలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొండ రమాదేవి, చెన్ను కల్యాణి, డాక్టర్ శివ, షేక్ నాగూర్, ముంగమూరి హైమారావు, అచ్చయ్య, బొంత సురేష్, షేక్ ముజీబ్, కరీముల్లా, షేక్ బద్రి, షేక్ ఖాదర్ మరియు 23వ వార్డు పార్టీ నేతలు కార్యకర్తలు మరియు తెనాలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలి

● శ్రేణులకు ముఖ్యనేతల సూచన




కాకినాడ (చైతన్యరథం) నవంబరు 11: పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, తుణుకు మాజీ ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణలు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కాకినాడ రూరల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాకినాడ రూరల్ నియోజకవర్గం నాయకులకు ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి పదంలో నడిపించే నాయకుడు ఒక చంద్రబాబు నాయుడు అని ఆయన వల్లే సాధ్యమనే విషయాన్ని ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో రూరల్ నియోజకవర్గం సమన్వయ కమిటీ సభ్యులకు నియోజకవర్గ క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌ల నియామకంపై చేసుకుని పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజలకి అండగా ఉండాలన్నారు. ప్రతీ కార్యకర్త ఒక ఎమ్మెల్యే అభ్యర్థిలా పని చేయ్యాలి అని ఈ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి శాసన మండలి సభ్యులు చిక్కాల రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# తాడిమర్రి మండలంలో టీడీపీ సత్తా చాటాలి

● కార్యకర్తలు, నాయకులకు పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ పిలుపు



ధర్మవరం (చైతన్యరథం) నవంబరు 11: ధర్మవరం నియోజకవర్గం, తాడిమర్రి మండలంలో వైసీపీ నాయకుల దౌర్జన్యాలపై గ్రామ స్థాయి నుంచి పోరాటం చేయాలని మాజీ మంత్రి పరిటాల సునీత ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ పిలుపునిచ్చారు. అనంతపురంలో తమ స్వగృహంలో తాడిమర్రి మండలానికి చెందిన టిడిపి ముఖ్య నాయకులు, క్లస్టర్ ఇన్చార్జ్‌లతో సమావేశం నిర్వహించారు. తాడిమర్రిలో ఉన్న సమస్యల గురించి ముందుగా తెలుసుకున్నారు. అనంతరం శ్రీరామ్ మాట్లాడుతూ ఈ మండలంలో గత ఎన్నికల్లో వైసీపీకి మెజార్టీ వచ్చిందని.. అయితే ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదన్నారు. ప్రజల్లోనూ ముఖ్యంగా ఆ పార్టీ నాయకుల్లోనే అసంతృప్తి కనిపిస్తోందన్నారు. ఎమ్మెల్యే తీరు వలన సొంత పార్టీ నాయకులు కూడా విసిగిపోయారన్నారు. మరోవైపు ప్రభుత్వం మీద వ్యతిరేకత పెరుగుతున్న తరుణంలో మనం మరింతగా గ్రామాల్లో బలపడాల్సిన అవసరం ఉందన్నారు. తాడిమర్రి మండలంలో మనకు మెజార్టీ పెరిగితే ధర్మవరంలో టీడీపీ జెండా ఎగరడం ఖాయమని శ్రీరామ్ అభిప్రాయపడ్డారు. మరోవైపు పరిటాల సునీత మాట్లాడుతూ పార్టీలో చిన్న చిన్న విభేధాలు ఉంటే పక్కన పెట్టి ఐక్యతగా పని చేయాలని సూచించారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ అధికారంలో రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. నియోజకవర్గంలో గతంలో జరిగిన తప్పిదాలు ఇక మీద ఉండకూడదని.. నియోజకవర్గ ఇన్ ఛార్జి గా శ్రీరామ్ మీకు అందుబాటులో ఉంటారన్నారు. మీకు ఏ కష్టం వచ్చినా నేరుగా శ్రీరామ్ మీ వెంట వస్తారని సునీత అన్నారు. ఇక నుంచి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.

# అధికారపార్టీ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి



మాడుగుల (చైతన్యరథం) నవంబరు 11: మాడుగుల నియోజకవర్గం, దేవరాపల్లిలో శుక్రవారం ఆర్‌టీఎస్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇన్‌చార్జి పీ.వీ.జీ కుమార్, మాడుగుల నియోజకవర్గం పరిశీలికులు లొడగల కృష్ణ, ఆర్‌టీఎస్ అవగాహన సదస్సు సభ్యులు కరక సత్యనారాయణ, అనకాపల్లి పార్లమెంటు ఐటీడీపీ ఇన్‌ఛార్జ్ శ్రీనివాస్, టీఎన్ఎస్ఎఫ్ శివ కృష్ణ యాదవ్, ప్రొఫెషనల్ వింగ్ రమణారావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆర్‌టీఎస్ కమిటీ సభ్యులు టెక్నాలజీ ఉపయోగించి ఏ విధంగా అధికార పార్టీని తిప్పి కొట్టాలో వివరించారు. ఇన్‌ఛార్జ్ పివిజి కుమార్ మాట్లాడుతూ మన నియోజకవర్గంలో ఉన్న నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ కలిసికట్టుగా పని చేయాలని సూచించారు.

# మీ ఇంటికి రంగుమారిన నీళ్లొస్తే ఊరుకుంటారా?

● దేవినేని ఉమామహేశ్వరరావు మండిపాటు



మైలవరం (చైతన్యరథం) నవంబరు 12: ఆత్మీయ సమావేశంలో భాగంగా విజయవాడ రూరల్ మండలం, జక్కంపూడి కాలనీలోని 170 నుండి 176 మరియు 199 నుండి 201 బ్లాకులలో నివాసముంటున్న వారితో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు సమావేశమయ్యారు. స్థానికులు మహిళలు గంజాయి బ్లేడ్ బ్యాచ్ సభ్యులతో తాము విసిగిపోయామని, ఎవరి మీదైనా చెబితే వారి ఇంటి ముందు వాహనాలను తగలబెట్టడం బ్లేడులతో టైర్లు కోసేయటం లాంటి బెదిరింపు చర్యలు పాల్పడుతున్నారని దేవినేని ఉమా దృష్టికి తీసుకొచ్చారు. మహిళలతో కలిసి మోడల్ చాపల మార్కెట్ సమీప ప్రాంతాలను పరిశీలించారు. అక్కడ నిర్మానుష ప్రాంతాల్లో వదిలేసిన మద్యం బాటిళ్ళను మీడియాకు చూపించారు. అనంతరం మాట్లాడుతూ... జగన్‌రెడ్డి తాడేపల్లి కొంపలో ఈ రంగుమారిన నీళ్లొస్తే ఊరుకుంటావా? ఎన్ని టీవీలు పగిలిపోతాయి... మా కాలనీలో ముప్పైవేల మంది ఈ నీళ్లు తాగుతున్నారు ! ఏంటీ ఈ ఖర్మ మాకు !! అంటూ వ్యాఖ్యానించారు. ప్రజల మధ్యలో వచ్చి కూర్చుంటే వారి బాధలు, కష్టాలు తెలుస్తాయని, ఆడపిల్లల భద్రతకు ఎవరు బాధ్యత తీసుకుంటారు? అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ పరిశీలకులు ఎం.ధారు నాయక్, స్థానికులు ఉప్పు రాజ్యలక్ష్మీ, చల్లా భాగ్యలక్ష్మీ, ప్రవీణ, కురుపూడి సూరిబాబు, కట్టా భువనేశ్వరి, ఉప్పు రామారావు, జక్కంపూడి పార్టీ నేతలు గద్దల శివాజీ, అన్నం హనుమంతరావు, బోయిన సుబ్రహ్మణ్యం, పోలుదాసు వెంకటరమణ, దాసరి శ్రీనివాసరావు, చిన్న అప్పలనాయుడు, దాసరి లక్ష్మీ, బోయిన పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు తెలుగుమహిళా ప్రమాణస్వీకారం



పల్నాడు (చైతన్యరథం) నవంబరు 11: పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో శుక్రవారం నాడు పల్నాడు జిల్లా తెలుగు మహిళా ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీ.వి ఆంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ పల్నాడు జిల్లా తెలుగు హాహిళలందరికి శుభాభినందనలు తెలియజేసారు. భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి మహిళలు ఎంతో కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ వైసిపి ప్రభుత్వం వచ్చాక మహిళలపై అత్యాచారాలు పెరిగిపోయాయని, బాధిత మహిళలు పోలీస్ స్టేషన్‌లకు వెళ్లి తమకు న్యాయం చేయమని కోరుతున్నప్పటికీ వైసిపి నాయకుల అండదండలతో దోషులు బయట తిరుగుతున్నారని అన్నారు. పల్నాడు జిల్లా మహిళలు అంత ప్రతి నియోజకవర్గాలలో వైసిపి నాయకులు చేస్తున్న అరాచకాలని ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ అధికారంలోకి వచ్చే వరకు ప్రతి ఒక్కరు తమ సేవలను పార్టీ కి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు, ఎచ్ఆర్‌డీ సభ్యులు వల్లెపు నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి భీమినేని వందనా దేవి, రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి షేక్ జరీనా సుల్తాన్, కార్యదర్శి డాక్టర్ కర్నాటి వరలక్ష్మి, జిల్లా మహిళా కమిటీ పరిశీలకులు ఆకుల జయసత్య, రాష్ట్ర మహిళా నాయకురాలు మిరియాల రత్నకుమారి, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్దన్ బాబు, పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్, అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, కార్యనిర్వాహక కార్యదర్శి కోసూరి వీరరాఘవులు, పల్నాడు జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ముంతాజ్ బేగం, జిల్లా మహిళా అధ్యక్షురాలు దాసరి ఉదయ శ్రీ, మహిళా ప్రధాన కార్యదర్శి గంగినేని లీలావతి, పల్నాడు జిల్లా మహిళా కమిటీ సభ్యులు మరియు జిల్లా లోని ఏడు నియోజకవర్గాల మహిళా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తదితర మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.




# జగన్ & కో కమిషన్ వసూళ్ల దెబ్బ అలా ఉంటది


ఢిల్లీ మద్యం
కుంభకోణంలో
ఏ-2 విజయ
సా(రా)యిరెడ్డి
అల్లుడు
మద్యం తాగితే వచ్చే
కిక్కు కంటే
అక్రమాల్లో వచ్చే సంపాదన
ఇచ్చే కిక్కే వేరప్పా!
దిల్లీ మద్యం కుంభకోణం..
అరబిందో శరత్ అరెస్టు
విజయసాయి
అల్లుడికీ లింకు!
దిల్లీ మద్యం వ్యాపారంలో..
30% శరత్ గుప్పిట్లోనే!
40 వేల్లో రూ.24 వేల కోట్ల
మద్యం దోపిడీ